

బాపట్ల: జెండా ఆవిష్కరణ అనంతరం సెల్యూట్ చేస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

స్వాతంత్ర్య సంబరాలతో గురువారం జిల్లా పులకించింది. మువ్వన్నెల రెపరెపలు, జాతీయ జెండా రంగుల అలంకరణలతో పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు నూతన శోభను సంతరించుకున్నాయి. చిన్నారుల నుంచి అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధుల వరకు పంద్రాగస్టు పండుగలో పాల్గొన్నారు. దేశభక్తిని చాటుతూ చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేయగా ఆయా కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో వాడవాడలా ప్రజలు పంద్రాగస్టు పండుగను వేడుకగా జరుపుకున్నారు. వాడవాడలా జాతీయ పతాకాల ఆవిష్కరణలు జరిగాయి. గుంటూరు పరేడ్ గ్రౌండ్‌లో, నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో, బాపట్లలో పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. గుంటూరులో నారా లోకేశ్, పల్నాడులో నాదెండ్ల మనోహర్, బాపట్లలో గొట్టిపాటి రవి కుమార్‌లు జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించి సందేశమిచ్చారు.

ఇది ప్రజా ప్రభుత్వం

- ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాం
- ప్రజలను భయపెట్టిన ల్యాండ్‌టైటిలింగ్ రద్దు
- 78వ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి గొట్టిపాటి

బాపట్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది ప్రజా ప్రభుత్వం. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాం.. అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్లలోని పరేడ్ గ్రౌండ్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య జిల్లా స్థాయి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి రాగానే రద్దు చేశామన్నారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలోనే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామని చెప్పారు. సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు.

మొక్కలతో ఆహ్వానం..

పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో మంత్రి గొట్టిపాటి పోలీసు కవాతును వీక్షించారు. వాహనంలో ముందు వరుసలో మంత్రితో పాటు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఉన్నారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అంగన్‌వాడీ చిన్నారుల జాతీయ నేతల వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నారు. చిన్నారుల ఆటపాటలకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులు తోడవడంతో పరేడ్ గ్రౌండ్ ప్రాంగణమంతా జెండా పండుగ శోభను సంతరించుకుంది. అతిథులకు చిన్నారులు మొక్కలను బహుమతిగా ఇచ్చి ఆహ్వానం పలకడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. అమరవీరుల కుటుంబాలను మంత్రి గొట్టిపాటి ఘనంగా సత్కరించారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనవడి భార్య చీరాలకు చెందిన పింగళి రమాదేవిని, స్వాతంత్ర్య సమరయోధుడు యారం అంకయ్య భార్య యాజలి గ్రామానికి చెందిన యారం అన్నమ్మ, ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన మరుప్రోలు జశ్వంత్‌రెడ్డి తల్లి వెంకటేశ్వరమ్మ, తండ్రి శ్రీనివాస రెడ్డిలను సన్మానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన 17 స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు



పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

జిల్లా ప్రగతిని చాటిన శకటాలు

బాపట్ల: జిల్లా ప్రగతిని చాటిచెప్పేలా స్వాతంత్ర్య వేడుకల్లో శకటాల ప్రదర్శన సాగింది. సోలార్ విద్యుత్ వల్ల ఉపయోగాలు, ఉచిత విద్యుత్ వంటి ప్రదర్శనలను విద్యుత్ శకటంపై ఏర్పాటు చేయగా మంత్రి రవికుమార్ రిమోట్ బటన్ నొక్కి వాటి పనితీరును పరిశీలించారు. ఈ శకటానికి మొదటి బహుమతిని ప్రకటించి డీఈ అంజనేయులు, ఏఈ పెరుగు శ్రీనివాసరావులకు మంత్రి బహుమతి అందజేశారు. గృహనిర్మాణశాఖకి ద్వితీయ, విద్యాశాఖకి తృతీయ, మున్సిపాల్టీ అన్న క్యాంటీన్ శకటానికి కన్సోలేషన్ బహుమతులు లభించాయి. పనితీరులో ప్రతిభ చూపిన జిల్లా అధికారులకు మంత్రి ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎస్పీ తుషార్‌డూడీ, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ఎంఎం.కొండయ్య, జేసీ బి.సుబ్బారావు, డీఆర్వో సి.హెచ్. సత్తిబాబు, ఆర్డీవో గంధం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తదితర నాయకులు



ప్రథమ బహుమతి సాధించిన బాపట్ల విద్యుత్‌శాఖ శకటం



ద్వితీయ బహుమతి సాధించిన గృహ నిర్మాణశాఖ శకటం



తృతీయ బహుమతి సాధించిన విద్యాశాఖ శకటం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనవడి భార్య రమాదేవిని సన్మానిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడీ



చీరాల మునిసిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య



అంగన్‌వాడీ కేంద్రాలలో జాతినేతల వేషధారణలో ఉన్న చిన్నారులను అభినందిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే నరేంద్రవర్మ కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడీ తదితరులు



నరసాయపాలెం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినుల నృత్యప్రదర్శన



బాపట్ల పట్టణంలోని అక్బర్‌పేట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



పోలీసుల నుండి గౌరవ వందన స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేశ్ చిత్రంలో కలెక్టర్, ఐజీ, ఎస్పీ

2047కి.. వికసిత ఆంధ్ర

- గుంటూరు వేడుకల్లో మంత్రి నారా లోకేశ్

గుంటూరు(ఆంధ్రజ్యోతి): దార్శనికతతో పని చేసే చంద్రబాబునాయుడు వికసిత భారత్ 2047 స్ఫూర్తితో వికసిత ఆంధ్రకు రూపకల్పన చేశారని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గుంటూరులోని పోలీసు పరేడ్‌గ్రౌండ్స్‌లో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జెండా ఆవిష్కరించిన అనంతరం లోకేశ్ ప్రసంగించారు. వికసిత ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌ని అక్టోబరు 2వ తేదీకి రూపొందించి మహాత్మాగాంధీ జయంతి రోజున ఆవిష్కరిస్తామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమరావతి కోసం కేటాయించిన రూ.15 వేల కోట్లతో రాజధానిలోని ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి అత్యవసర చికిత్స చేసేందుకు స్టెమి కార్యక్రమంలో భాగంగా 5 ఆస్పత్రుల్లో రూ.40 వేల ఖరీదైన ఇంజక్షన్లను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు.



జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్, వందనం చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు

లక్ష్యాల సాధనకు ప్రణాళిక

- పల్నాడు వేడుకల్లో మంత్రి మనోహర్

నరసరావుపేట(ఆంధ్రజ్యోతి): జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే ప్రగతి లక్ష్యాల సాధనకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జెండా ఆవిష్కరించిన అనంతరం మనోహర్ ప్రసంగించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఏటా 15 శాతం అభివృద్ధిని సాధించే దిశగా 2024-29 ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. 7,500 హెక్టార్లలో బిందు, తుంపర్ల సేద్యం అమలుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. గోదావరి పెన్నా నదుల అనుసందానంలో రూ.6020.15 కోట్లతో చేపట్టిన మొదటి దశ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నరసరావుపేటలోని క్రీడా ప్రాంగణంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఖేలో ఇండియా పథకం కింద రూ.4.50 కోట్లు మంజూరయ్యాయన్నారు.

బదిలీలకు.. రైట్ రైట్

- నెలాఖరు వరకు నిషేధం సడలింపు
- రేపటి నుంచి వివిధ శాఖల్లో బదిలీల సందడి
- విధివిధానాలను ఖరారు చేసిన సాధారణ పరిపాలనాశాఖ

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎప్పుడెప్పుడా అని ఉద్యోగులు ఎదురు చూస్తున్న సాధారణ బదిలీలకు అనుమతి వచ్చింది. ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని నెలాఖరు వరకు సడలిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో బదిలీల సందడి ప్రారంభం కానుంది. జిల్లా స్థాయి అధికారులతో పాటు ఆయా శాఖల్లోని సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, క్లాస్-4 ఉద్యోగులు బదిలీ కానున్నారు. కొత్త జిల్లాలు ఏర్పడినప్పటికి రాష్ట్రపతి గజిట్ పబ్లికేషన్ జరగనందున పాత జిల్లా ఆధారంగా ఎవ్వరినీ సొంత జిల్లాలకు బదిలీ చేయొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2024 జూలై 31 నాటికి ఒకే స్టేషన్‌లో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలి. ఇతర ఉద్యోగులంతా కూడా పరిపాలన సౌలభ్యం దృష్ట్యా బదిలీలకు అర్హులే. ఒక స్టేషన్ అంటే ఆ జిల్లాలో ఏ హోదాలో ఐదేళ్లుగా కొనసాగుతున్నా బదిలీ చేయాల్సిందే. దృష్టి లోపం ఉన్న ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. అలానే గిరిజన ప్రాంతాల్లో రెండేళ్ల కంటే ఎక్కువకాలం విధులు నిర్వహిస్తున్న వారికి కూడా ప్రాధాన్యం ఇస్తారు. 40 శాతం, అంతకంటే ఎక్కువ అంగ వైకల్యం ఉన్న వారికి, బుద్ధిమాంద్యం కలిగిన పిల్లలున్న వారికి కూడా ప్రాధాన్యం ఉంటుంది. మెడికల్ గ్రౌండ్స్ పైనా బదిలీలకు ప్రయార్టీ ఇస్తారు. వితంతువులు, భార్య, భర్త ఒకే ఊరిలో పని చేసేందుకు అవకాశం కల్పిస్తారు. గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్స్(అధ్యక్షుడు, సెక్రెటరి, ట్రెజరర్)లకు బదిలీ నుంచి మినహాయింపు ఉంటుంది. వీళ్లు మూడు సార్లు తొమ్మిదేళ్ల పాటు ఒక స్టేషన్‌లో కొనసాగవచ్చు. అయితే దీనిని అడ్డం పెట్టుకుని గుర్తింపు లేని సంఘాల నాయకులు కూడా బదిలీల నుంచి మినహాయింపు పొందుతున్నారని ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆఫీసు బేరర్స్ అన్న పదాన్ని ఎవరెవరికి వర్తిస్తుందనేది కూడా నిర్వచించాలని కోరుతున్నారు.

ఎన్‌సీఈఆర్‌టీ 'ప్రయాస్' పోటీ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్&ట్రెయినింగ్(ఎన్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ సైన్స్ అండ్ మేథమెటిక్స్(డీఈఎస్ఎం)- 'ప్రమోషన్ ఆఫ్ రీసెర్చ్ ఆటిట్యూడ్ ఇన్ యంగ్ అండ్ యాస్పిరింగ్ స్టూడెంట్స్(ప్రయాస్) 2024 స్కీమ్' గైడ్‌లైన్స్ విడుదల చేసింది. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్స్, మేథమెటిక్స్ విభాగాల్లో ఆసక్తిని కలిగించి పరిశోధనల దిశగా ప్రోత్సాహాన్ని అందించేందుకు ఈ ప్రోగ్రామ్‌ని ఉద్దేశించారు. ఇందులో భాగంగా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పరీక్షించి వారి సృజనాత్మకతను పెంపొందించేలా పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తమ ప్రాంతాల్లోని ప్రధాన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి శాస్త్రీయంగా పరిశోధనలు చేయాలి. ఇందుకు తమ పాఠశాల ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవచ్చు.

తమ పరిశోధనల వివరాలతో ప్రాజెక్ట్ ప్రపోజల్‌ను సంస్థ ఈ మెయిల్‌కు పంపాలి. ప్రాజెక్ట్ వర్క్ వ్యవధి ఏడాది. అవసరం మేరకు మరో ఆర్నెల్లు పొడిగించే వీలుంది. నిబంధనల ప్రకారం పూర్తిచేసిన ప్రాజెక్ట్ పరిశోధన పత్రాలను ఎన్‌సీఈఆర్‌టీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు.

అర్హత: తొమ్మిది నుంచి పదకొండో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తు నాటికి విద్యార్థుల వయసు 14 నుంచి 18 ఏళ్ల మధ్య ఉండాలి. ఒకరు లేదా ఇద్దరు విద్యార్థుల గ్రూప్ తమ టీచర్, హెచ్ఈఐ సహకారంతో రీసెర్చ్ చేయవచ్చు. తొమ్మిది నుంచి పన్నెండోతరగతి వరకు సైన్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీ/మేథమెటిక్స్ బోధించే పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) గైడ్‌గా వ్యవహరించవచ్చు. ఒక పాఠశాల నుంచి ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి.

- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఆగస్టు 25



- **దరఖాస్తుల స్క్రీనింగ్:** ఆగస్టు 31
- **ప్రాజెక్ట్ ప్రపోజల్ సెలెక్షన్‌కు చివరి తేదీ:** సెప్టెంబరు 5
- **జ్యూరీ ఎంపిక చేసిన ప్రాజెక్ట్‌ల సమాచారం:** సెప్టెంబరు 10న
- **ప్రాజెక్ట్ రీసెర్చ్ వర్క్ ప్రారంభం:** సెప్టెంబరు 15 నుంచి
- **ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేసేందుకు చివరి తేదీ:** 2025 సెప్టెంబరు 14
- **ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిషన్:** 2025 సెప్టెంబరు 20
- **ఈ మెయిల్ ఐడీ:** prayaasncert@gmail.com
- **వెబ్‌సైట్:** ncert.nic.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/W6jLfS4లో చదవండి.

దిక్సూచి DIKSUCHI

SCHOLARSHIP ALERT

Corteva Agriscience

Description: An initiative of Corteva Agriscience India Pvt. Ltd., this program aims to provide financial assistance to meritorious students pursuing postgraduate, doctoral or undergraduate courses in the area of agriculture, as well as students in Classes 11 and 12 with STEM subjects.

Eligibility: Female students in postgraduate (MBA/ M.Sc./ M.Tech.), doctoral, or undergraduate courses, as well as for those in Classes 11 and 12 with STEM subjects (government/private schools).

- The applicant's annual family income must be 6,00,000 or less. Students from across India can apply. Children of employees of Corteva & Buddy4Study are not eligible.

Prizes & Rewards:

- For PG students: INR 50,000
- For UG students: INR 25,000
- For school students: INR 10,000

Last Date to Apply: 13-09-2024

Short Url: www.b4s.in/aj/CASP4

Infosys Foundation

Description: An initiative by Infosys Foundation to support female students in India who aspire to pursue undergraduate degrees in STEM (Science, Technology, Engineering, Mathematics) subjects.

Eligibility: Female students who are citizens of India and enrolled in the first year of their 4-year undergraduate course in the fields of engineering, medicine (MBBS), and other related STEM subjects at institutes of repute (NIRF accredited) are eligible.

Applicants must have obtained admission into the identified colleges and must have completed their Class 12. The annual family income of the applicants from all sources must be less than or equal to 8 lakh. Candidates must not have availed other scholarships for the same expenses

Prizes & Rewards: The selected candidates will receive a scholarship of up to 1 lakh per annum, covering tuition, living expenses, and study materials, for the duration of the course against paid receipts.

Last Date to Apply: 15-09-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/ISTS2

KSB Scholarship

Description: KSB Ltd through Care Charitable Trust invites applications from female students in their first year of a diploma in engineering or any polytechnic course to provide them with financial support for their studies.

Eligibility: Girls studying in the first year of a diploma in engineering or any polytechnic course. Students studying or having domiciles in and around Pune, Nashik, Ahmednagar, Satara, and Coimbatore. Students who have scored more than 60% marks in their previous classes are eligible to apply. Students' family income from all sources should be less than INR 8 lakh per annum. Children of employees of KSB Care Charitable Trust and Buddy4Study are not eligible.

Prizes & Rewards: Scholarship of INR 25,000 and mentorship support

Last Date to Apply: 16-09-2024

Short Url: www.b4s.in/aj/KSBMP1

buddy4study.com

నవ్య | చిత్రజ్యోతి

ఐపీఎస్ ఆఫీసర్‌గా...

విష్వక్ సేన్ కథానాయకుడిగా శ్రీధర్ గంటా దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. 'వీ.ఎస్ 13' వర్కింగ్ టైటిల్. గురువారం చిత్రీకరణ ప్రారంభించారు. కన్నడ నటి సంపద హీరోయిన్. ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. సెప్టెంబరు నుంచి రెగ్యులర్ షూటింగ్ జరగనుంది. గ్రామీణ నేపథ్యంలో విభిన్న



పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విష్వక్ నిజాయితీ గల ఐ.పీ.ఎస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: కిశోర్‌కుమార్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.



ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌లో గౌరవ అతిథిగా పాల్గొనేందుకు ఆహ్వానం అందిన నేపథ్యంలో రామ్‌చరణ్ తన కుటుంబంతో గురువారం మెల్‌బోర్న్ చేరుకున్నారు. పది రోజుల పాటు సాగే ఈ చలనచిత్రోత్సవంలో ఇండియన్ ఆర్ట్స్ అండ్ కల్చర్ అంబాసిడర్ పురస్కారాన్ని రామ్‌చరణ్ అందుకోనున్నారు.

కంటతడి పెట్టించిన కవిత

విలక్షణ నటుడు, గాయకుడిగా సుపరిచితుడైన ఆయుష్మాన్ ఖురానా పశ్చిమ బెంగాల్‌ను కుదిపేస్తున్న ట్రైనీ వైద్యురాలి హత్య ఘటనపై తన కలం ఝుళిపించారు. బాధితురాలి ఆవేదనకు అక్షరరూపం ఇచ్చిన ఆయన ఆ కవితను చదువుతున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా వైరల్ అయింది. అది విన్న మనసున్న ప్రతి మనిషి కళ్లు ఆర్తితో చెమర్చుతున్నాయి. 'నేనే అబ్బాయిని అయి ఉంటే గది తలుపు వేయకుండా నిద్రపోవచ్చు కదా' అంటూ మొదలైన కవిత మగవాడిగా ఉండడంలోని స్వేచ్ఛను, ఆడపిల్లలపై ఉన్న పరిమితులను వర్ణిస్తూ సాగింది. తన ఆవేదనను



ఆయుష్మాన్ ఆవిష్కరించిన తీరుతో ఆ కవిత విన్న ప్రతి ఒక్కరూ ఆ వైద్యురాలి ఆవేదనను అనుభూతి చెందుతున్నారు. 'నిర్భయ హత్య ఘటన జరిగి 12 ఏళ్లు... అయినా మనలో మార్పు రాలేదు. ఇప్పుడు మళ్లీ అదే తరహా ఘటన' అని నటి కరీనా కపూర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలియాభట్, ప్రీతిజింతా సహా పలువురు బాలీవుడ్ నటీనటులు ఈ ఘటనను ఖండించారు.

భావోద్వేగాల సమ్మేళనం


బండి సరోజ్‌కుమార్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'పరాక్రమం'. ఈ నెల 22న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ కిషన్ మాట్లాడుతూ "సరోజ్ కుమార్ నిజాయితీ గల దర్శకుడు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. "ప్రతీ కామన్ మ్యాన్‌కు కనెక్టయ్యే చిత్రమిది. ఈ సినిమా ఎన్నో భావోద్వేగాల సమ్మేళనం" అని దర్శకుడు బండి సరోజ్‌కుమార్ అన్నారు.





సమంత సమాధానం?

సమంత ఏం చేసినా సంచలనమే. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన సెల్ఫీ చర్చనీయాంశమైంది. ఇది నాగచైతన్య నిశ్చితార్థం తర్వాత ఆమె పోస్ట్ చేసిన తొలి ఫొటో కావడమే అందుకు కారణం. ఇందులో సమంత స్టైలిష్‌గా కనిపించారు. ఈ స్టిల్‌లో సమంత ఎడమ కణతపై మధ్యవేలును ఉంచారు. దర్శకుడు రాజ్ నిడమోరుతో డేటింగ్‌లో ఉన్నారంటూ తనపై వస్తున్న పుకార్లను పట్టించుకోబోనని శామ్ చెప్పకనే చెప్పారని కొందరు నెటిజన్లు అంటున్నారు. 'ది మ్యూజియం ఆఫ్ పీస్ అండ్ క్వైట్' అని రాసున్న టీషర్ట్‌ను సమంత ధరించారు. దీంతో ఈ కొటేషన్ ద్వారా కొందరికి సమంత సరైన సమాధానం చెప్పారని మరో అభిమాని వ్యాఖ్యానించారు.





దసరా బరిలో పొట్టేల్

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల జంటగా నటించిన చిత్రం 'పొట్టేల్'. సాహిత్ ఎం. దర్శకత్వంలో నిశాంక్‌రెడ్డి, సురేశ్ కుమార్ సడిగె నిర్మించారు. గురువారం చిత్రబృందం విడుదల తేదీని ప్రకటించింది. దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ పోస్టర్‌ను విడుదల చేశారు.

అక్టోబర్‌లో హారర్ థ్రిల్లర్

వెంకటసాయి గుండ ప్రధాన పాత్రలో నటించిన హాలీవుడ్ చిత్రం 'ద డిజర్వింగ్'. ఈ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌ను కోకా సింగ్ అరోర దర్శకత్వంలో వెంకటసాయి గుండ, తిరుమలేశ్ గుండ్రాత్, విస్మయ్‌కుమార్ కొత్తపల్లి నిర్మించారు. సమాజంలో జరిగే పలు అంశాలను ఆధారం చేసుకుని విభిన్నంగా తెరకెక్కింది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. 'ద డిజర్వింగ్'ను ఆక్టోబరు 1న విడుదల చేస్తున్నట్లు తెలిపారు.





బాలల చిత్రం అభినవ్

భీమగాని సుధాకర్ గౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న బాలల చిత్రం 'అభినవ్'. సమ్మెట గాంధీ, సత్య ఎర్ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. గురువారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "బాలకార్మిక వ్యవస్థను, గంజాయి మాఫియాను నిర్మూలించడమే ఈ సినిమా ప్రధాన కథాంశం. ఇది అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది. ప్రేక్షకులను కట్టిపడేసే భావోద్వేగాలు ఈ సినిమాలో ఉన్నాయి. సామాజిక చైతన్యమే ఈ సినిమా ధ్యేయం" అని అన్నారు.

వినాయక చవితికి విడుదల

రాజ్‌తరుణ్, మనీషా కంద్కూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'భలే ఉన్నాడే'. ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను జె.శివసాయి వర్ధన్ దర్శకత్వంలో ఎన్.వి.కిరణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి సమర్పిస్తున్నారు. తాజాగా, మేకర్స్ ఈ సినిమా డేట్‌ను ప్రకటించారు. వినాయక చవితి సందర్భంగా ఈ చిత్రాన్ని సెప్టెంబరు 7న విడుదల చేస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది.



జీరోలో హీరోగా

నటుడు శివాజీ రాజా తనయుడు విజయ్‌రాజా హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'జీరో'. ఈ స్పోర్ట్స్ డ్రామాను లక్ష్మీనారాయణ దర్శకత్వంలో ఆర్.లక్ష్మణరావు, ఆర్.శ్రీను నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తనికెళ్ల భరణి మాట్లాడుతూ "మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. తప్పక విజయం సాధిస్తుంది" అని చెప్పారు. "అన్ని వర్గాల ప్రేక్షకులకి ఈ సినిమా నచ్చుతుంది" అని దర్శకుడు లక్ష్మీనారాయణ అన్నారు. "ఈ సినిమాలో అందరికీ కనెక్ట్ అయ్యే ఆసక్తికర అంశం ఉంది" అని నిర్మాత ఆర్.లక్ష్మణరావు తెలిపారు.








మంత్రి నారా లోకేశ్‌తో వైదికపై గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు తగిన ప్రాధాన్యం

● గతంలో గ్యాలరీలోనే.. మంత్రి లోకేశ్ ఆదేశాలతో ఈ దఫా వేదిక పైకి

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పోలీసు పరేడ్‌గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య వేడుకలు గతంలో జరిగిన ప్రతీసారి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కేవలం వీఐపీ గ్యాలరీలో మాత్రమే కూర్చుని వీక్షించేవారు. అప్పట్లో ఇన్‌చార్జి మంత్రి, అధికారులు ఉండి కూడా వారిని వేదిక పైకి ఆహ్వానించేవారు కాదు. దాంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాసేపు ఉండి వెళ్లిపోయేవారు. ఈ దఫా మాత్రం మంత్రి నారా లోకేశ్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు వేదిక పైన సీట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దాంతో ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, పంచుమర్తి కల్పన, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్‌లు వేదికపై ఆశీనులై మంత్రితో సంభాషించారు.

స్టాల్స్‌ని సందర్శించిన మంత్రి లోకేశ్.. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ని మంత్రి లోకేశ్ సందర్శించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, డీఆర్‌డీఏ, మెప్మా, డ్వామా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖలు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, ఏపీఎం ఐపీ, ఆయుష్, వ్యవసాయం, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా మహిళ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను, చేనేత వస్త్రాలను మంత్రి లోకేశ్ కొనుగోలు చేశారు. విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్‌లు, వీల్‌చైర్స్ అందజేశారు. ఏపీఎం ఐపీ ద్వారా స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అలానే స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను, మాజీ సైనికులతో మంత్రి లోకేశ్ ముచ్చటించారు.



ప్రారంభానికి సిద్ధంగా వున్న అన్న క్యాంటీన్

నేడే అన్న క్యాంటీన్ల ప్రారంభం

● రూ.15 రూపాయలకే మూడు పూటలా ఆహారం

గుంటూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల క్రితం వరకూ ఐదు రూపాయలకే పేదలకు పట్టెడన్నం అందించిన అన్న క్యాంటీన్లు జిల్లాలో తిరిగి ప్రారంభం కాబోతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం గుడివాడలో లాంఛనంగా అన్న క్యాంటీన్ ప్రారంభించారు. తొలి విడతలో ప్రారంభించనున్న 100 క్యాంటీన్లలో మిగిలిన 99 క్యాంటీన్లను శుక్రవారం ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో అన్న క్యాంటీన్లను జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించనున్నారు.

జోన్ పరిధిలో 39 క్యాంటీన్లు .. గుంటూరుజోన్ పరిధిలో మొత్తం 39 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపింది. అందులో గుంటూరు నగరం లోనే 8 క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు. వాటిలో 7 క్యాంటీన్లు తొలివిడతలోనే ప్రారంభించి పేదలకు ఐదు రూపాయలకే ఆహారం అందించనున్నారు. గుంటూరు పశ్చిమనియోజకవర్గంలోని పల్నాడు బస్టాండు, చుట్టుగుంట, మిర్చియార్డు, తూర్పు నియోజకవర్గంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్దనున్న రైతుబజార్, నల్లచెరువు రిజర్వాయర్ వద్ద, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అడవి తక్కెళ్లపాడులోని డీటీసీ కార్యాలయం వద్ద, నగరాలలోని ఐడీ ఆసుపత్రి వద్ద క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. ముందుగా పల్నాడు బస్టాండు వద్దనున్న అన్నక్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రారంభించను న్నారు. వాటితోపాటు మంగళగిరి పాత బస్టాండు, తాడేపల్లి, ఉండవల్లిలోని సీఎం ఇంటి వద్ద, రాష్ట్ర సచివాలయం వద్ద వున్న అన్న క్యాంటీన్లు కూడా అధికారులు ప్రారంభించనున్నారు.

త్యాగధనుల పోరాట ఫలం.. స్వాతంత్ర్యం



మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ కే.గంగాధరరావు, ఇతర అధికారులు

● స్వాతంత్ర్య పోరాట ఘట్టాలు యువతకు స్ఫూర్తిదాయకం
● సామాజిక ఇబ్బందుల కారణంగానే పేదరికం
● అమరావతి రాజధానితో యువతకు ఉజ్వల భవిష్యత్తు
● ఏఎన్‌యూ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు
● ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం

పెదకాకాని, ఆగస్టు 15 :నేడు భారతదేశ స్వేచ్ఛా వాతావరణంలో మనగలగుతుందంటే దానికి ఎందరో మహానుభావుల త్యాగఫలం ఉందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు తెలిపారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని ఏఎన్‌యూ పరిపాలనా భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన ఇన్‌చార్జి వీసీ మొదటగా జాతీయ జెండాను ఎగరవేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది, ఎన్నో ఏళ్ల పోరాడిన ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. ముఖ్యంగా సిపాయిల తిరుగుబాటు, క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ, జలియన్ వాలాబాగ్ వంటి ఎన్నో పోరాట ఘట్టాలు చరిత్రలో నిలిచే ఉంటాయని, భావితరాలకు స్ఫూర్తినిస్తుంటాయని అన్నారు. నేడు మన దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతుందన్నారు. ప్రస్తుతం పాశ్చాత్య దేశాల్లో యువత సంఖ్య చాలా తక్కువ అని, ఈ పరిస్థితి కారణంగానే ఆయాదేశాలు ఇబ్బందితులు పడుతున్నాయన్నారు రానున్న పదేళ్ల లో మనదేశం కూడా అదే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల ద్వారా యువత మరింత చురుగ్గా వారి లక్ష్యాలను చేరుకుంటూనే, దేశ సమగ్రతను కాపాడేందుకు ముందుకు నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మేకిన్ ఇండియా నినాదం మంచి ఫలితాలనిస్తుందన్నారు. వస్తువుల ఎగుమతిలో మనస్థానం మెరుగైందన్నారు. ఐటీ, ఫార్మసీ రంగంలో ఎంతో వృద్ధి సాధించామన్నారు. కొన్నిరకాల సామాజిక ఇబ్బందుల కారణంగానే మనదేశంలో అనేక మంది పేదలున్నారని, ఆయా సామాజిక ఇబ్బందుల సమస్యలను తొలగించినప్పుడే పేదరికాన్ని రూపుమాపకగలమని, అంతవరకు పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ఆయా వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని సూచించారు. ఇద్దరుకుమించి పిల్లలు ఉంటే వారు స్థానిక ఎన్నికలలో పోటీకి అనర్హులు అన్న చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం మార్పులుచేస్తూ తీసుకున్న నిర్ణయం ఎంతో ఆహ్వానించతగినదన్నారు. నూతన రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశాలున్నాయని, అనేక కంపెనీలు ఇక్కడ ప్రారంభం కానున్నాయని అలాగే బ్యాంకింగ్ రంగం, పరిశ్రమల రంగం,సేవల రంగం, ఫార్మసీరంగం, ఐటీ రంగం, నిర్మాణరంగం వంటి వాటిల్లో అపార ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. యువత వాటిని అందిపుచ్చుకొనే విద్య, నైపుణ్యాలను కలిగి ఉండాలన్నారు. జీవిత గమనంలో ఎన్నో ఒడిదొడుకులు ఉంటాయని వాటిని అధిగమించి ముందుకు సాగితేనే జీవిత లక్ష్యాలు నెరవేరుతాయని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రెక్టర్ ప్రొఫెసర్ కే.రత్న షీలా మణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జీ.సింహాచలం, డైరెక్టర్లు, కో-ఆర్డినేటర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాణాలు పణంగా పెట్టి గెలిపించారు

● ప్రతి గ్రామానికి సాగునీరు అందిస్తాం
● వీలైనంత వేగంగా వరికపూడిశెల పూర్తి చేసి చూపిస్తాం
● నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు


మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, వేదికపై ఎమ్మెల్యే జూలకంటి


దుర్గి, ఆగస్టు 15: ఇటీవల ఎన్నికల్లో ప్రజలు ప్రేమతో పాటు ప్రాణాలు సైతం పణంగా పెట్టి తనను, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని గెలిపించారని, అందుకు ప్రతిఫలంగా పల్నాడు ప్రజల కలలను నెరవేర్చుతానని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముటుకూరు గ్రామ సర్పంచ్‌గా దొండపాటి చెన్నయ్య ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బుగ్గవాగు నుంచి మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తామన్నారు. పల్నాడు ప్రజల కల అయిన వరికపూడిశెలను సాధ్యమైనంత త్వర గా పూర్తిచేసి ప్రజలు రుణం తీర్చుకుంటామన్నారు. గ్రామస్థులు సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్, లింగా బ్రహ్మయ్య, తోటకూర శ్రీనివాసరావు, లింగా రమేష్, చిరుమామిళ్ల కృష్ణయ్య, దుగ్గెంపూడి జానకి రామయ్య, పులి హరి, తోటకూర శ్రీనివాసరావు, రుద్రాల రవి, మేకల దాసు, కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న డీఆర్ఎం రామకృష్ణ

రైల్ విహార్‌లో స్వాతంత్ర్య వేడుకలు

● గౌరవ వందనం స్వీకరించిన డీఆర్ఎం రామకృష్ణ

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నల్లపాడు రైల్ విహార్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు డీఆర్ఎం ఎం.రామకృష్ణ జాతీయ జెండాని ఎగుర వేసి ఆర్పీఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే శాఖ దేశంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన ప్రజలను కలుపుతుందని, అంతేకాకుండా ట్రేడ్, కామర్స్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ఐదేళ్లలో గుంటూరు - బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని, సెప్టెంబరు నుంచి తొలిదశ పనులు కుక్కడం - నడికుడి మధ్యన ప్రారంభిస్తామన్నారు. ఎర్రుబాలెం - కొండపల్లి - అమరావతి - నంబూరు నూతన రైలు మార్గం రూ. 2,047 కోట్లతో నిర్మించేందుకు రైల్వేబోర్డు, నీతి ఆయోగ్ సంస్థలు డీపీఆర్‌ని ఆమోదించాయన్నారు. కార్యక్రమంలో గుంటూరు డివిజన్ ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఆశలత, ఏడీఆర్ఎం కే సైమన్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.


రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

మాచర్ల రూరల్, ఆగస్టు 15: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ అధికారులు గురువారం ప్రాజెక్ట్ రెండు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. రెండు గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 16200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా సాగర్ జలాశయం నీటిమట్టం 590.00 అడుగులు ఉంది. ఇది 312.04 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 8023 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7518 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,988 క్యూసెక్కులు, రెండు క్రస్ట్ గేట్ల ద్వారా 16200, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 63,129 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 63,129 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ క్రస్ట్‌గేట్లకు జాతీయ జెండా రంగులతో లైట్లను అమర్చారు. రాత్రి వేళ ఇదెంతో ఆకర్షణీయంగా ఉంది.

క్యూఆర్ కోడ్‌తో రైల్వే టిక్కెట్ల కొనుగోలు

● అన్ని రైల్వేస్టేషన్లలో అమలు

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే క్రమంలో రైల్వేశాఖ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకొంది. జనరల్ టిక్కెట్ కౌంటర్లలో ఇప్పటివరకు టిక్కెట్ తీసుకోవాలంటే సరిపడా చిల్లరతో నగదు చెల్లించాలి. బుకింగ్ క్లర్కు వద్ద చిల్లర ఉంటే ఇస్తారు. లేదంటే కాసేపు పక్కన ఉండమంటారు. దీని వలన ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. ఒకపక్క రైలు బయలుదేరే సమయం సమీపిస్తుండటంతో చాలా సందర్భాల్లో చిల్లర వదిలేసి వెళ్లిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో టిక్కెట్ కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్‌తో పేమెంట్ చేసే పరికరాలను అన్ని రైల్వేస్టేషన్లలో రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వలన ప్రయాణీకుడు ఏ స్టేషన్‌కి టిక్కెట్ కావాలని చెప్పగానే బుకింగ్ క్లర్కు ఆ వివరాలను సిస్టమ్‌లో ఎంటర్ చేసి క్యూఆర్ కోడ్‌ని జనరేట్ చేస్తారు. ప్రయాణీకుడు తన మొబైల్ ఫోన్ ద్వారా ఏ యూపీఐ యాప్ అయినా వినియోగించి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నగదు చెల్లింపు జరపగానే టిక్కెట్ జనరేట్ అవుతుంది. దానిని బుకింగ్ క్లర్కు ప్రయాణీకుడికి అందజేస్తారు. దీని వలన టిక్కెట్ కౌంటర్లలో చిల్లర సమస్యలు తప్పుతాయని రైల్వే అధికారులు తెలిపారు. ఈవిధానం పారదర్శకతకి మైలురాయిగా నిలుస్తుందని, మాన్యువల్ నగదు చెల్లింపులనుంచి ఉపశమనం కలిగిస్తుందన్నారు.

నేటి నుంచి జోన్ -1కు సాగర్ నీరు..

నకరికల్లు, ఆగస్టు15: నాగార్జునసాగర్ కుడికాలువ పరిధిలోని ఆయకట్టుకు శుక్రవారం నుంచి సాగు నీరు విడుదల చేయనున్నట్టు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు కే.రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పమిడిపాడు బ్రాంచ్ కాలువ మినహా పల్నాడు, గుంటూరు జిల్లాలకు (జోన్-1) నీటిని విడుదల చేయనున్నట్టు తెలిపారు.

సెప్టెంబరు మొదటి వారం నుంచి జోన్-2కు..

సాగర్ కుడికాలువ పరిధిలోని జోన్-2లో ఆయకట్టు భూములకు సెప్టెంబరు మొదటివారం నుంచి సాగునీరు విడుదల చేయనున్నట్టు కే.రవి తెలిపారు. ఈ ఆయకట్టు పరిధిలో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని రైతులు ఉన్నారన్నారు. రైతులు నారు మళ్ళు, మిర్చి, పత్తి, ఇతర పంటలకు ఈ నీటిని వినియోగించుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా సహకరించాలని కోరారు.

డెంగీ లక్షణాలతో

అంగన్‌వాడీ కార్యకర్త మృతి


లక్ష్మీ (ఫైల్‌ఫొటో)

బాపట్ల, ఆగస్టు 15 : బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మీ డెంగీ లక్షణాలతో మృతి చెందారు. అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ అవార్డు గ్రహీత పీవీఎస్.నాగరాజు భార్య లక్ష్మీ మృతి గురించి తెలుసుకున్న ఐసీడీఎస్ సిబ్బంది, రాజకీయపార్టీల నేతలు, ఫోటోగ్రాఫర్లు దిగ్భ్రాంతికి గురయ్యారు. కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆమెను గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూండగా ఆరోగ్యం విషమించి గురువారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమె మృతి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నేత అన్నం సతీష్ ప్రభాకర్ ముత్తాయిపాలెం వెళ్ళి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ జేశారు.

విజృంభిస్తోన్న డయేరియా

● క్రోసూరు మండలం, హసానాబాద్‌లో మొత్తం తొమ్మిది కేసులు..
● ఇంటింటి సర్వే చేపట్టిన వైద్య ఆరోగ్య సిబ్బంది


హసానాబాద్‌లో ఇంటింటి సర్వేలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది

క్రోసూరు, ఆగస్టు 15: క్రోసూరు మండలం హసానాబాద్‌లో డయేరియా విజృంభిస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని అన్ని గ్రామాల ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్లు, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, ఆషా వర్కర్లు విస్తృతంగా ప్రతి ఇంటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఇప్పటివరకు గ్రామంలో తొమ్మిది డయేరియా కేసులు నమోదైనట్టు ఆరోగ్య సిబ్బంది తెలిపారు. విరోచనలు అవుతున్న వారి మూత్ర నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపినట్టు వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్‌సాద్ తెలియ జేశారు. అనుమానితుల వద్ద నుంచి కూడా నమూనాలు సేకరించారు. గ్రామంలోపారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. మురుగు కాలువల్లో ఎబాట్ ద్రావణాన్ని, గ్రామం మొత్తం బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించినట్టు, మూడు చేతిపంపు బోరింగ్‌లను సీజ్ చేసినట్టు వైద్య ఆరోగ్య సిబ్బంది తెలిపారు. తెలిపారు. గ్రామంలోని ప్రైవేట్ మంచి నీటి ప్లాంట్ నుంచి కూడా నీటి నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపినట్టు డాక్టర్ మహమ్మద్‌సాద్ తెలిపారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి పూర్తి సమాచారాన్ని సేకరించినట్టు, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నట్టు ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించటానికి అవసరమైన అన్ని రకాల మందులను వైద్యశిబిరంలో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

ప్రపంచ స్థాయి డెయిరీలతో 'సంగం' పోటీ

● చైర్మన్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), ఆగస్టు15: ప్రపంచ స్థాయి డెయిరీలతో సంగం డెయిరీ పోటీ పడే విధంగా అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. వడ్లమూడి సంగం డెయిరీ ఆవరణలో గురువారం 78వ స్వతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని నరేంద్ర కుమార్ ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ సంగం డెయిరీ అభివృద్ధికి రైతులు, ఉద్యోగులు, కార్మికులు నిరంతరం పాటు పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో నూతన శాఖలను ఏర్పాటు చేసి సంగం డెయిరీని విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంగం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన 750 టన్నుల నాణ్యమైన పశు గ్రాస విత్తనాలను దేశంలోని వివిధ రాష్ట్రాల పాడి రైతులకు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 160 టన్నుల పసు గ్రాస విత్తనాలను పాడి రైతులకు ఉచితంగా అందించామన్నారు. సంగం బ్రాండ్ ద్వారా చిరు ధాన్యాలు కూడా ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి చేయటానికి ప్రణాళికలు రూపొందిస్తునట్లు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులు రూపొందించి వినియోగదారులకు అందించటం ద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యమిస్తున్నట్లు చైర్మన్ నరేంద్ర కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సంగం డెయిరీ ఎండీ గోపాళకృష్ణన్, పాలకవర్గ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

త్యాగధనులను స్మరించుకోవాలి

● ట్రాన్స్‌కో ఏఈ పత్తిపాటి మంగయ్య ● ఆర్వీఆర్‌జేసీలో స్వాతంత్ర్య వేడుకలు


మాట్లాడుతున్న పత్తిపాటి మంగయ్య

గుంటూరు (విద్య), ఆగస్టు 15: స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన త్యాగధనులను యువత నిత్యం స్మరించుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ పత్తిపాటి మంగయ్య అన్నారు. చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీ కళాశాలలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ట్రాన్స్‌కో పత్తిపాటి మంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను దేశాభివృద్ధి వినియోగించాలని కోరారు. జైకిసాన్, జైజవాన్ నినాదాలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ కే.రవీంద్ర, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులతో డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

విద్యార్థులతోనే మార్పు సాధ్యం

● స్వాతంత్ర్య వేడుకల్లో విజ్ఞాన్ వీసీ ఆచార్య పీ. నాగభూషణ్

గుంటూరు (విద్య), ఆగస్టు 15: దేశం అభివృద్ధి చెందాలంటే మార్పు అవసరమని, ఆ మార్పు విద్యార్థులతోనే సాధ్యమని విజ్ఞాన్ యూనివర్సిటీ వీసీ ఆచార్య పీ.నాగభూషణ్ అన్నారు. గురువారం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వీసీ నాగభూషణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలు పెంపొందాలని, రానున్న పదేళ్లలో దేశం అభివృద్ధి పథాన పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.



విద్యార్థులతో భాష్యం రామకృష్ణ

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

● భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ

గుంటూరు (విద్య),ఆగస్టు15: ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని ఉన్నతంగా ఎదగాలని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం బ్లూమ్స్‌లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలు నిర్ధేశించుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన త్యాగధనుల్ని విస్మరించరాదని, వారిని నిత్యం స్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జడ్‌ఈవో వరలక్ష్మీ, ప్రిన్సిపాల్ గిరిజారాణి, కవిత తదితరులు పాల్గొన్నారు. తొలుత భాష్యం రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


రేంజ్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

రేంజ్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

గుంటూరు, ఆగస్టు 15: గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి జాతీయ పతాకావిష్కరణ చేసి వందన సమర్పణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పోరాటం ఫలితంగా స్వాతంత్ర్యం లభించిందని, వారి పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాలన్నారు. అనంతరం కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఏఆర్ డీఎస్పీ శాంతకుమార్, ఆర్‌ఐలు శ్రీనివాసరావు, శ్రీహరిరెడ్డి, బ్రహ్మానందం, మినిస్టరియల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.86 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	98, 107,118
చికెన్ విత్ స్కిన్	190.00
చికెన్ స్కిన్ లెస్	200.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

మహనీయుల త్యాగాల స్ఫూర్తితో పనిచేయాలి

● ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడుతున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, ఆగస్టు 15 : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. టీడీపీ కార్యాలయంలో పార్టీశ్రేణులతో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి, ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాల వారి కోసం సమసమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పఠాన్ రాజేష్, ఎండి మొహిద్దీన్‌బేగ్, సోమయ్య పాల్గొన్నారు.

● ప్రతి ఒక్కరు జాతీయభావాలను పెంపొందించుకోవాలని ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ వి.నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో కలిసి ఎంపి పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరించి మహాత్ముని పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన రెడ్డి, టీడీపీ పట్టణాధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, కార్యదర్శి కూచిపూడి ఝాన్సీరాణి, జి.గిరిజారాణి, షేక్. నజ్మా, మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు కాగిత నాగభూషణమ్మ, నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి పాల్గొన్నారు. అదేవిధంగా కొండుబొట్లపాలెం, నందిరాజుతోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ, జనసేన, బీజేపీ,టీడీపీనాయకులు పాల్గొన్నారు.

● బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం గురించి వివరించారు. జడ్జి ఎం.పవన్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

● బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, బాపట్ల జూనియర్ కళాశాల, బాపట్ల పబ్లిక్ స్కూల్, బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, బాపట్ల ఫార్మసీ కళాశాలలో ఎడ్యుకేషన్‌సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి జాతినేతలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ కోశాధికారి రామకృష్ణ, ఉపాధ్యక్షులు దిలీప్‌కుమార్, కరస్పాండెంట్ హరిపద్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బాపట్ల వ్యవసాయ కళాశాల, బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, బాపట్ల ఆహారవిజ్ఞాన సాంకేతిక కళాశాలలో కూడా వేడుకలను నిర్వహించారు.

జిల్లా అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు



జేసీ సుబ్బారావుకు ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి రవికుమార్, కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలలో భాగంగా జిల్లా అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళీ, ఎస్పీ తుషార్ డూడీ, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ఎం.ఎం.కొండయ్య, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తదితరులు కలిసి అధికారులకు పురస్కారాలు అందజేసి అభినందించారు. జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు, డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, ఆర్డీవో గంధం రవీందర్, చీరాల ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి, రేపల్లె ఆర్డీవో బి.ఎస్.హేలా షారోను, డీఆర్‌డీఏ పీడీ వై.పిచ్చిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి విబి విలియమ్స్, జిల్లా వ్యవసాయశాఖాధికారి వై.రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి కె.రమేష్‌బాబు, మత్స్యశాఖ జేడీ డాక్టర్ పి.సురేష్, సాంఘిక సంక్షేమ శాఖ ఏడీ జె.రాజా దెబోరా, ఆర్డీవో ఆర్.సురేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయ్మ, ఆర్అండ్‌బి ఇఇ వి.శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ ఆఫీసర్ ఎం.బాగ్యారావు, జిల్లా ఉద్యానవనశాఖాధికారిణి పి.జెన్నెమ్మ, జిల్లా హాస్పటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏవీ శేషుకుమార్, జిల్లా ట్రెజరీ ఆఫీసర్ ఆర్.శివకామేశ్వరి, జిల్లా ప్లానింగ్ అధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా మైన్స్ అధికారి ఆర్.రాజేష్‌కుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ సి.మాధవనాయుడు, ఎస్ఈ జి.అంజనేయులు తదితరులకు సేవా పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా రెవెన్యూ శాఖతోపాటు కలెక్టరేట్ సిబ్బందికి కూడా ఉత్తమ సేవా పురస్కారాలు అందజేసి అభినందించారు.

ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు పురస్కారాలు



ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమ ఇన్‌చార్జి సీఐ సీహెచ్ సింగయ్యకు ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

బాపట్ల,ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులకు సేవా పురస్కారాలను అందజేశారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళీ, ఎస్పీ తుషార్ డూడీ, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ, ఎం.ఎం.కొండయ్య, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తదితరులు కలిసి సేవా పురస్కారాలు అందజేసి అభినందించారు. అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్, ఎస్పీ సీసీ హరికృష్ణ, రేపల్లె డిఎస్పీ టి.మురళీ కృష్ణ, క్రైమ్ డీఎస్పీ పి.జగదీష్‌నాయక్, డిసిఆర్‌బి సీఐ బాలమురళీకృష్ణ, చుండూరు సీఐ సి.హెచ్.ఎల్.ఎన్. శ్రీనివాస్, అద్దంకి టౌన్ సీఐ పి.కృష్ణయ్య, చీరాల రూరల్ సర్కిల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమ ఇన్‌చార్జి సీఐ సి.హెచ్.సింగయ్య, ఎస్‌బి సీఐ కె.శ్రీనివాసరెడ్డి, ఎఆర్‌డిఎస్పీ ఎస్.చంద్రమోహన్, అడ్మిన్ ఆర్ఐ షేక్.మౌలుద్దీన్, ఐటి కోర్ ఎస్సై నాయబ్ రసూల్ తదితరులకు ప్రశంసపత్రాలు అందజేసి అభినందించారు. అదేవిధంగా అనేకమంది పోలీసు సిబ్బందికి సేవా పురస్కారాలు అందజేసి అభినందనలు తెలిపారు.

● పిట్టలవానిపాలెం, ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మండల విద్యాశాఖాధికారి-1 ఉయ్యూరి వెంకటేశ్వరరావుకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జె.వెంకటమురళీ, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ (బాపట్ల), మద్దులూరి మాలకొండయ్య(చీరాల) చేతులమీదగా ఉత్తమ ఎంఈవోగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అలాగే వెలుగు కార్యాలయంలో సీసీగా విధులు నిర్వహిస్తున్న పి.గాంధీ ప్రశంసపత్రాన్ని అందుకున్నారు.

● కొల్లూరు, ఆగస్టు 15 : భట్టిప్రోలు ఏపీఎంగా పని చేస్తున్న గుడిమెట్ల సత్యనారాయణ, రేపల్లె క్లస్టర్ స్త్రీ నిధి మేనేజర్ పిల్లి అశోక్, మండల సమాఖ్య అకౌంటెంట్ బత్తుల శిరీష, సెర్ప్ డిపార్ట్‌మెంట్ ద్వారా డీఆర్‌డీఏ పీడీ పిచ్చిరెడ్డి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

● కర్లపాలెం, ఆగస్టు 15 : మండలంలోని పెదగొల్లపాలెం పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ బొమ్మనబోయన సాంబయ్యకు నెహ్రూ యువకేంద్రం తరుపున పలు సేవా కార్యక్రమాలు అందించినందుకుగాను కలెక్టర్ జె.వెంకటమురళీ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ ఉత్తమ అవార్డు అందజేశారు. సాంబయ్యకు పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పేరలి బాలకృష్ణమూర్తి, చింతాయపాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు పెదమల్లు రంగారావు, టీడీపీ నాయకులు పమిడి భాస్కరరావు, సర్పంచ్ యల్లావుల నాని, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గోపాలరావు, వరబాబులు అభినందనలు తెలిపారు.

● చుండూరు, ఆగస్టు 15 : జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మోదుకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.హేమకుమారి ఎంపికయ్యారు. బాపట్లలో జరిగిన వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ నుంచి ఆమె అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్డీవో సుగుణమ్మ, తహసీల్దార్ మల్లికార్జునరావు, ఈవోపీఆర్డీ ఎస్.కుమారస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల సర్పంచ్‌లు, పంచాయతీ సిబ్బంది ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

పోరాట వీరుల బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు

● కలెక్టర్ జె.వెంకటమురళి



కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి, జేసీ సుబ్బారావు తదితరులు

బాపట్ల, ఆగస్టు 15 : ఎందరో ప్రాణత్యాగాలు, పోరాటవీరుల బలిదానంతోనే స్వాతంత్ర్య ఫలాలు అందుకున్నామని కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. 78వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం కలెక్టరేట్‌లో జరిగాయి. కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతకానికి సెల్యూట్ చేసి పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మహనీయుల త్యాగాల స్ఫూర్తితో ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. జాతీయజెండా ఆవిష్కరించి తెలుగుతల్లి పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా రాష్ట్ర కోశాధికారి బి.కృష్ణచైతన్య, నాయకులు ఎస్‌బిఎస్‌జి తిలక్, కొట్రా రామకృష్ణ, షేక్.కరీముల్లా, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, భావన్నారాయణ,రమేష్, కృష్ణప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుతల్లి పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తదితరులు

పట్టణంలోని జనసేనపార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ నేతల త్యాగాలను కొనియాడారు. జనసేననాయకులు విష్ణుమొలకల చంద్రమోహన్, ఏసోబు, గిడుగు మాధురి, నరసింహారావు, ఆరమళ్ళ సుజిత, పడమటి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ కార్యాలయంలో వద్ద ఎంపీపీ చినపోతుల హరిబాబు పార్టీశ్రేణులతో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించి ఎందరో ప్రాణత్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. పట్టణ, మండల వైసీపీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి, ఎస్సీసెల్‌అధ్యక్షులు జోగి రాజా తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జెబి శ్రీధర్, మామిడి బత్తుల అశోక్, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, కంచర్ల ఏసురత్నం, పల్లప్రోలు ఫణేంద్ర, పొన్నగంటి శ్రీను, దేవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, ఆగస్టు 15 : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో, పాఠశాలల్లో, తహసీల్దార్ కార్యాలయంలో, ఎంఈవో, ఎంపీడీవో కార్యాలయంలో, చందోలు పోలీసుస్టేషన్, ఆయా గ్రామపంచాయతీలలో, సొసైటీ కార్యాలయాలలో అంగన్‌వాడీ కేంద్రాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో దెందుకూరి సీతారామరాజు, ఎంపీడీవో భవనం మారుతీశేషమాంబ, తహసీల్దార్ కార్యాలయంలో పి.మెహర్‌కుమార్, చందోలు పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, విద్యాకమిటీ ఛైర్మన్‌లు తదితరులు పాల్గొని మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ఖాజీపాలెం కేవీఆర్ కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం స్వాతంత్ర్య వేడుకలను కళాశాల కరస్పాండెంట్, సెక్రటరి మంతెన శ్రీనివాసకుమార్ అధ్యక్షతన కళాశాల ఉపాధ్యక్షుడు మంతెన శివరామరాజు నిర్వహించారు. అతిథులుగా రిటైర్డ్ ఇండియన్ నేవీ అధికారి మంతెన సుబ్బరాజు, రిటైర్డ్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారి పి.వీరయ్య, కోంబేట్ రిటైర్డ్ ఇంజనీర్ సయ్యద్ సాధిక్ పాల్గొని మాట్లాడారు. తొలుత అతిథులు జాతీయ పతాకావిష్కరణ గావించి ఎన్‌సీసీ విద్యార్థులతో గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.శివప్రసాద్, జాయింట్ సెక్రటరి మంతెన కృష్ణంరాజు, వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణరెడ్డి, వి.విద్యామణి పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం టీడీపీ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల సీనియర్ నాయకులు లక్కంరాజు వెంకటపతిరాజు, మాజీ ఎంపీపీ బొలగాని వెంకటసులోచన నారాయణ, గూడారి వెంకయ్య, రమేష్, పి.నరసరాజు, గోపిరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● చందోలులో మదరస అరేబియా అతారూల్ ఉలూమ్ స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలను చందోలు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి చంద్రిక, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, స్కూల్ కరస్పాండెంట్ ముస్తాక్, ఫైజ్, మహ్మద్‌రజాక్ పాల్గొన్నారు.

● కొల్లూరు, ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విజయలక్ష్మి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఏడుకొండలు, టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ, బీజేపీ కార్యాలయం వద్ద గళ్లా వెంకట కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొమ్ము తులామాను, ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో విద్యాకమిటీ ఛైర్మన్లు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

● భట్టిప్రోలులో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లలిత కుమారి, రెవెన్యూ కార్యాలయ తహసీల్దార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ, జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్లు, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో విద్యాకమిటీ ఛైర్మన్లు, టీడీపీ కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

● కర్లపాలెం, ఆగస్టు 15 : కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్‌లో



కర్లపాలెం పురవీధులలో జాతీయ నాయకుల వేషధారణలో ర్యాలీ నిర్వహిస్తున్న హైవెండ్ హైస్కూల్ చిన్నారులు

స్వాతంత్ర్య సంబరాలు అంబరాన్ని అంటాయి. పలువురు చిన్నారులు జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తులు, ఆర్మీ జవాన్లు సంఘ సంస్కర్తల వేషదారణలను వేసి కర్లపాలెం పురవీధులలో మార్చ్‌ఫాస్ట్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు. హైస్కూల్‌లో జాతీయ జెండాను మేనేజింగ్ డైరెక్టర్ సాయిమహేంద్రబాబు ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి ఛైర్మన్ ఉదయచంద్రరావు, డైరెక్టర్ చాందిని, సాయిమహేంద్రబాబు, ఉపాధ్యాయులు పుష్పాంజలి ఘటించారు. పాఠశాలలో చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇన్‌చార్జి లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు రఫీ, రామలక్ష్మీ, రజియాసుల్తానా, నెహ, హిమబిందు, స్వప్న, స్పందన, అనూష, దివ్య, సుమలత పాల్గొన్నారు.

మండలంలోని దమ్మనవారిపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న సతీష్ ప్రభాకర్ ఫుడ్ పార్క్‌లో గురువారం మాజీ ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. స్వాతంత్ర్యసమరయోధుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో చాయిస్ లిమిటెడ్ ఛైర్మన్ జోస్ థామస్, డైరెక్టర్ థామస్ జోస్ పాల్గొన్నారు. ప్రాంగణంలో పలు సాంస్కృతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి తమ్మినేని వెంకటేశ్వర్లు

● రేపల్లె, ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలను నియోజకవర్గంలోని రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని సీనియర్ సివిల్ జడ్జి తమ్మినేని వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేసన గోపాలరావు, వడ్లమూడి ఉదయ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు పిఎన్‌బి శర్మ, శ్రీవాణి, బాలరాజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న అనగాని శివప్రసాద్, నాయకులు

● పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంత్రి అనగాని సోదరుడు అనగాని శివప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాన్ని మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, నాయకులు జివి నాగేశ్వరరావు, గోగినేని పట్టాభి రామారావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, కారుమూరు జ్యోతి, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, దేవరిగి రంగా, నాగశ్రీ, పంతాని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హేలా షారోన్ జాతీయ జెండాను ఎగురవేశారు.

● వైసీపీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ, వైసీపీ నాయకులు గడ్డం రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు అన్నం సాయివరప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలను పంచిపెట్టారు. బీజేపీ నాయకులు బి.వెంకటేశ్వరరావు, వి.శివరాంప్రసాద్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఛైర్‌పర్సన్ కట్టా మంగ ఆవిష్కరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, స్థానిక పోలీస్‌స్టేషన్లో పట్టణ సీఐ సూర్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సీహెచ్ సువార్త జెండాను ఆవిష్కరించారు.

● రేపల్లె మండలం పిరాట్లంకలో కమతం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కమతం సాంబశివరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని అలవర్చుకుని దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో తోట శివన్నారాయణ, వి.వీరరాఘవయ్య, చినవెంకటేశ్వర్లు, కమతం బ్రహ్మారావు, సర్పంచ్ కమతం రమాదేవి, ఎ.నాగమల్లేశ్వరరావు, వెంకట్రామయ్య, జ్యోతి పాల్గొన్నారు.

● వేమూరు, ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలను గురువారం మండల పరిధి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. దేశ ఔన్నత్యాన్ని చాటుకుంటూ ప్రజలు తమ ఇళ్లపై కూడా జాతీయ జెండాలు ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుశీల, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఎల్లమాటి మోహన్‌రావు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అధికారిని సునీత, ప్రభుత్వ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ గాయత్రి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రవికిరణ్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద డాక్టర్ అనిల్‌కుమార్, విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈవో వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు కార్యాలయం వద్ద కార్యదర్శి అంజిబాబు, పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ వెంకట సురేష్‌బాబు జాతీయ జెండా ఎగురవేశారు. గ్రామ పంచాయితీల వద్ద సర్పంచ్‌లు, ప్రభుత్వ పాఠశాలల వద్ద పాఠశాలల కమిటీ ఛైర్మన్లు, ప్రైవేటు పాఠశాలల కమిటీ ఛైర్మన్‌లు ప్రైవేటు పాఠశాలలు, బ్యాంకులు, ప్రైవేటు రంగ సంస్థల వద్ద బాధ్యులైన వ్యక్తులు జెండా ఎగురవేసి వందనం చేశారు. పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జంపని హైస్కూల్లో అన్నపూర్ణ ట్రస్ట్, ఇతర దాతల సహకారంతో ఒకటి నుంచి పది తరగతుల విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులతో పాటు అనేక బహుమతులను అందించారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

● చెరుకుపల్లి, ఆగస్టు 15 : గ్రామాలలోని పంచాయతీ, రెవెన్యూ, ఎంపీడీవో పోలీస్‌స్టేషన్, ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాలను సర్పంచ్‌లు, అధికారులు ఎగురవేసి మిఠాయిలను అందజేశారు. టీడీపీ నాయకుడు మల్లాది రామకృష్ణ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ పద్మావతి, చెరుకుపల్లి పోలీస్‌స్టేషన్‌లో అనిల్‌కుమార్ జెండాలను ఆవిష్కరించారు.

● చుండూరు, ఆగస్టు 15 : మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లికార్జునరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్డీవో కార్యాలయంలో ఎమ్డీవో సుగుణమ్మ, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ శ్రీనివాసరావు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద, విద్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. టీడీపీ మండల కార్యాలయం వద్ద పార్టీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గూదేటి ఎల్లారెడ్డి, చుండూరు, మోదుకూరులో జనసేనకార్యాలయాల వద్ద శ్రీమన్నారాయణ, పి.శ్రీనివాసరావు జెండాలను ఆవిష్కరించారు.

● అమృతలూరు, ఆగస్టు 15 : మండల పరిధిలోని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమృతలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ వినయ్ బాబు జెండా ఆవిష్కరించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు దాతల సహకారంతో సుమారు రూ.22 వేల ప్రోత్సాహక బహుమతులు అందించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కూచిపూడి నెహ్రూబాబు, మండల పరిషత్ కార్యక్రమంలో ఎంపీపీ రాపర్ల నరేంద్రకుమార్, అమృతలూరు, యలవర్రులో టీడీపీ కార్యాలయాల వద్ద, పాంచాళవరంలో పంచాయతీ కార్యాలయం వద్ద వేమూరు నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పావులూరి హేమచంద్ జెండా ఆవిష్కరించారు. గోవాడలో స్వాతంత్ర్య సమరయోధుడు పావులూరి శివరామకృష్ణయ్య విగ్రహం వద్ద గ్రామస్తులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నెహ్రూబాబు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించే విధంగా పాఠాలు చెప్పాలి



విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఆగస్టు 15 : విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించాలని అందుకు ప్రధాన భూమిక వహించాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరులోని శ్రీకృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో నిర్మితమైన అదనపు గదులు, కంప్యూటర్ విభాగాన్ని గురువారం ఆనందబాబు ప్రారంభించారు. జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్య యుతంగా ప్రజలు మార్పు సాధించారన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ ఎర్రకోట వద్ద చేసిన ప్రసంగాన్ని ప్రస్తావనకు తెచ్చి కొద్ది రోజుల్లో భారతదేశం అతి బలమైన దేశంగా బలపడుతుందని, ప్రధాని ప్రకటించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించగా వారికి బహుమతులు అందించారు. ఆర్టిస్ట్ ప్రసాద్, డప్పు కళాకారులు ఆదాం, లాజరు, టీడీపీ విజయం కోసం కృషి చేసిన కైతేపల్లి దాసు, గంటా సాంబశివరావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్, టీడీపీ మండల అధ్యక్షుడు దండే వెంకట సుబ్బారావు, ఇన్‌చార్జి ఎంపీడీవో శేఖర్, తహసీల్దార్ సుశీల, ఎంఈవో వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ గాయత్రి, ఎస్ఐ రవికిరణ్, వ్యవసాయశాఖ అధికారి సునీత, పోలీసు శాఖల అధికారులు, జనసేన, టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పలువురు అభిమానులు ఆనంద్‌బాబుకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించి స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలిపారు.

ఆరోగ్యకర వాతావరణాన్ని ఏర్పాటు చేసుకుందాం

వేమూరు, ఆగస్టు 15 : గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని, అందుకు సమష్టి కృషి అవసరమని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద పారిశుధ్య చర్యలకు వినియోగించే కార్మికుల రిక్షాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీ నిధులను దారి మళ్ళించడం వల్ల పారిశుధ్య చర్యలకు విఘాతం కలిగిందన్నారు. కూటమి పాలనలో చట్టపరంగా పంచాయతీలకు స్వేచ్ఛను కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో శేఖర్, తహసీల్దార్ సుశీల, గ్రామ పంచాయతీ ఈవో భూపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

ముత్తాయపాలెం సందర్శించిన వైద్యాధికారులు



ముత్తాయపాలెంలో హడావుడిగా నీటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

బాపట్ల, ఆగస్టు 15 : ముత్తాయపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి డెంగీ లక్షణాలతో మృతి చెందినట్లు తెలుసుకున్న వైద్యాధికారులు గ్రామాన్ని సందర్శించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బందితో కలిసి గ్రామంలో నీటిపరీక్షలు, పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో విషజ్వరాలు విజృంభించి ప్రజలు అల్లాడిపోతున్నారని స్థానికులు అనేకసార్లు వైద్యాధికారులకు చెప్పినప్పటికి గ్రామంలో వైద్యసేవలదించలేదని పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. బాపట్ల మండల, పట్టణప్రాంతాలలో అనేక మంది జ్వరపీడితులు తలనొప్పితో బాధపడుతూ ఆసుపత్రులు చుట్టూ తిరుగుతున్నారు. ఇళ్ళ మధ్య పందుల సంచారం, పారిశుధ్యం అధ్వానం వంటి కారణాలతో విషజ్వరాలు విజృంభిస్తున్నాయని ప్రజలు అంటున్నారు.

ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

కొల్లూరు, ఆగస్టు 15 : అనంతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పాఠశాలలో పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు ప్రతిభ కలిగిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లూరు నాగశ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● రేపల్లె, ఆగస్టు 15 : పట్టణంలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో ఆప్తమిత్ర సంస్థ ఆధ్వర్యంలో 2023-24విద్యా సంవత్సరంలో 10వతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమస్థానం పొందిన విద్యార్థులకు రూ.లక్ష విలువైన నగదు బహుమతులను అనగాని శివప్రసాద్ అందజేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుర్రం మురహరిరావు, తాతా ఏడుకొండలు, ఆప్తమిత్ర సభ్యులు ఆకుల సాయిరామ్, ప్రసాద్, రవికిషోర్, మాధవి, సునీత, పాఠశాల హెచ్ఎం ప్రవీణ పాల్గొన్నారు.

నేడు అన్న క్యాంటీన్ ప్రారంభం

బాపట్ల, ఆగస్టు 15 : పేదప్రజలకు 5రూపాయలకే ఆహారం అందించే అన్నాక్యాంటీన్ బాపట్ల పట్టణంలో శుక్రవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించేందుకు సిద్ధం చేశారు. సూర్యలంకరోడ్డులోని మీ సేవ కేంద్రం పక్కనే నూతన హంగులతో రూపుదిద్దుకున్న అన్నాక్యాంటీన్ శ్రావణ శుక్రవారం రోజు ప్రజలకు అంకితం చేస్తున్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, కలెక్టర్ జె.వెంకటమురళీ తదితర నాయకులు, అధికారులు కలిసి ప్రారంభించే ఈ క్యాంటీన్‌లో ప్రతిరోజు ఉదయం టిఫెన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించే ఏర్పాటు చేశారు.

సబ్‌స్టేషన్‌లకు ప్రతిపాదనలు పంపండి

బాపట్ల, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): లోడ్ ఎక్కువ పడే చోట సబ్‌స్టేషన్‌లకు ప్రతిపాదనలు పంపాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ కళాశాల గెస్ట్‌హౌస్‌లో ఉన్న మంత్రి రవికుమార్‌ను గురువారం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ అంజనేయులు, ఏఈ పెరుగు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో విద్యుత్ విభాగం పరిస్థితిపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల టౌన్‌లో సబ్‌స్టేషన్ నిర్మాణానికి గతంలో శంకుస్థాపన జరిగిందని, దానిని పూర్తి చేయాలని మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని స్థానిక శాసనసభ్యుల అభిప్రాయం మేరకు సబ్‌స్టేషన్‌లు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను జాయింట్ కలెక్టర్ సుబ్బారావు కలిసి అద్దంకి నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు

స్వాతంత్ర్యంతోనే సమాన అవకాశాలు : కలెక్టర్



కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి, ఎంపీ తెన్నేటి, ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, ఆగస్టు 15 : స్వాతంత్ర్యంతోనే సమానంగా ఎదిగే అవకాశాలు అందరికి అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు. 78వ స్వాతంత్ర్యదినోత్సవంలో భాగంగా గురువారం రాత్రి కలెక్టర్ బంగ్లాలో హైటి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరయ్యారు. కళాకారుల, చిన్నారుల సాంప్రదాయ నృత్యప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్యలతో కలిసి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

చెరుకుపల్లి, ఆగస్టు 15 : చేనేత కార్మికుల అభివృద్ధే సంక్షేమంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం చెరుకుపల్లిలోని ఆరుంబాక వీవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ పద్మావతి, ఆర్ఐ మౌనిక, టీడీపీ మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, నాయకులు తాతా ఏడుకొండలు, పూషడపు కుమారస్వామి, సంఘ అధ్యక్షుడు దివి రాంబాబు, మొహమాటం రాధాకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, వంగర చక్రవర్తి,అవ్వారు రామారావు తదితరులు పాల్గొన్నారు.



పోటీ పడుతున్న ఎడ్ల జత

టీడీపీ ఆధ్వర్యంలో ఎడ్ల బండలాగుడు పోటీలు

బల్లికురవ. ఆగస్టు 15 : గ్రామీణ ప్రాంతాల్లో ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బల్లికురవలో టీడీపీ ఆధ్వర్యంలో ఎడ్ల బండలాగుడు పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈదర హరిబాబు, టీడీపీ యువనాయకులు గొట్టిపాటి కమల్ కిషోర్ (బాబీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ వ్యవసాయం అంటే గుర్తుకు వచ్చేది ఎడ్లు అని ఇపుడు ఎడ్ల పెంపకం తగ్గుతున్న రోజుల్లో మరలా వాటిని రైతులకు గుర్తు చేసేలా ఎడ్ల బండలాగుడు పోటీలను టీడీపీ పార్టీ నేతలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బండ లాగుడు పోటీలకు పలు ప్రాంతాల నుంచి ఏడు జతలు రాగా, ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు నిర్వహించాంచారు. ఈ పోటీలను తిలకించేందుకు పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం విజేతలకు వారు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గొట్టిపాటి లక్ష్మయ్య, పావులూరి సత్యనారాయణ, మలినేని గోవిందరావు, గొట్టిపాటి చౌదరిబాబు, చిట్టిపోతు మస్తానయ్య, బెల్లంకొండ సుబ్బారావు, గొట్టిపాటి అనిల్ పాల్గొన్నారు.

విజేతల వివరాలు

ఎడ్ల బండ లాగుడు పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా ఇనిమెల్ల గ్రామానికి చెందిన కటకం వెంకటేశ్వర్లు ఎడ్ల జత 2957 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలవగా రూ.50వేల నగదును అందజేశారు. రెండో స్థానంలో భూపాల్ అనే రైతు ఎడ్లు 2896 అడుగులు లాగి రూ.40వేల నగదును అందజేశారు. మూడోస్థానంలో ఆర్ఆర్ మెమోరియల్ ఎడ్లు 2870 అడుగుల దూరం లాగి రూ.30 వేల బహుమతిని అందజేశారు. నాలుగు, అయిదు ఆరు స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతలకు కూడా బహుమతులను దాతలు అందజేశారు.



అద్దంకిలో కొళాయి నుంచి వచ్చిన మురుగు నీరు

కొళాయిల నుంచి మురుగు నీరు

అద్దంకి, ఆగస్టు 15 : అద్దంకి పట్టణంలో కుళాయిలకు తరచూ రంగు మారిన నీరు సరఫరా అవుతుండడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాకానిపాలెం ట్యాంక్ పరిధిలో గత నాలుగైదు రోజులుగా రంగు మారిన నీరు సరఫరా అవుతున్నాయని అద్దంకి అభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నం త్రిమూర్తులు ఆరోపించారు. కనీసం వాడుకోవడానికి కూడా వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. వ్యాధులుప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి మురుగు, రంగు మారిన నీరు సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రేషన్ డీలర్లు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

పర్చూరు, ఆగస్టు 15 : రేషన్ దుకాణదారులకు సముచిత స్థానం కల్పించే విధంగా రేషన్ దుకాణాల వద్దనే ప్రజా పంపిణీ జరిపించే విధంగా ప్రజా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రేషన్ దుకాణదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం పర్చూరు బొమ్మల సెంటర్‌లో రేషన్ డీలర్లు చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కన్నెర్ల కిష్ణకిషోర్, రాఘవయ్య, పవన్, నవత, బోగాది నాగేశ్వరరావు, వెంకట్రావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, ఎంపీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్పొరేటర్లు

టీడీపీలో చేరిన మరో ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 15: వైసీపీకి చెందిన మరో ఇద్దరు కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటికే 19 మంది టీడీపీలో చేరగా, గురువారం చింతపల్లి గోపి, పసుపులేటి విజయలక్ష్మి భర్త పసుపులేటి శ్రీనివాసరావు చేరారు. దీంతో వైసీపీ నుంచి వచ్చిన వారి సంఖ్య 21కి పెరగ్గా, టీడీపీ కార్పొరేటర్లు ఆరుగురు, జనసేనకు ఒక కార్పొరేటర్లు ఉన్నారు. దీంతో తెలుగుదేశం కూటమి కార్పొరేటర్ల సంఖ్య 28 కాగా, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్‌లు కో ఆప్షన్ సభ్యులుగా ఉండటంతో ప్రస్తుతం టీడీపీ బలం 31కు పెరిగింది.

ఘనంగా లాల్‌జాన్‌బాషా వర్ధంతి

టీడీపీ సీనియర్ నాయకుడు లాల్‌జాన్‌బాషా వర్ధంతిని ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌బాషా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ కపిల్‌బాషా, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ప్రగతి!

నాలుగు ప్రధానాంశాలతో 15శాతం వృద్ధి లక్ష్యం

పేదరిక నిర్మూలన కోసం సీఎం ప్రతిష్టాత్మక కార్యక్రమాలు

మాదకద్రవ్యాల బెడద నుంచి యువతకు విముక్తి

స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి స్వామి

త్వరలో వెలిగొండ తొలిదశ..

సెప్టెంబరు ఆఖరుకు గుండ్లకమ్మ గేట్లు పూర్తి

పేదల ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లు

జిల్లావ్యాప్తంగా భారత 78వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, వివిధ సంస్థల ప్రాంగాణాలలో రెపరెపలాడాయి. జిల్లాకేంద్రమైన ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వ అధికారిక కార్యక్రమం కనులపండువగా సాగింది. జిల్లా మంత్రి స్వామి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అలాగే జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని తెలిపారు. ప్రంద్రాగస్టు వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థుల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ ఉద్యోగులకు స్వామి ప్రశంసాపత్రాలను అందజేశారు.



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న మంత్రి దోలా

ఒంగోలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పేదరిక నిర్మూలన, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, వనరుల సమర్థ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగు ప్రధానాంశాలను తీసుకొని 15శాతం వృద్ధి లక్ష్యంగా జిల్లా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వెల్లడించారు. సమర్థవంతమైన పాలనను ప్రజలకు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. అలాగే దేశ ప్రజలను మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడేందుకు యువత ఉద్యమించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకొని జిల్లాలోని ప్రతి పౌరుడు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జాతీయ పతాకాన్ని మంత్రి డాక్టర్ స్వామి ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి డాక్టర్ స్వామి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతుందన్న స్వామి కేంద్రప్రభుత్వం కూడా జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్యాకేజి కింద ఏటా రూ.50 కోట్లు మంజూరు చేయనుందన్నారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దుతోపాటు పాసుపుస్తకాలపై వ్యక్తుల చిత్రాల ముద్రణ విధానాన్ని తొలగించి రాజముద్రతతో పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వకాలంలో జరిగిన భూస్కాంల నిగ్గుతెలుస్తామని మంత్రి డాక్టర్ స్వామి ప్రకటించారు. భూముల సర్వే రికార్డుల నమోదులో జరిగిన అక్రమాలు, అవకతవకలపై చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట

వ్యవసాయ అనుబంధ రంగాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్న మంత్రి స్వామి కౌలు రైతుల పెరుగుదలను గుర్తించామన్నారు. జిల్లాలో 45వేల మందికి సాగు ధ్రువీకరణ పత్రాలు అందజేత లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఉద్యాన, బిందుసేద్యం పెంపు లక్ష్యంలో భాగంగా జిల్లాలో రూ.343 కోట్లతో 30వేల హెక్టార్లలో బిందుసేద్యం, రూ.7.79 కోట్లతో ఉద్యాన విస్తరణ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో వచ్చేనెల 1 నుంచి పశుగణన సర్వే చేయనున్నట్లు, అలాగే పశువుల షెడ్ల నిర్మాణాలకు రాయితీ భారీగా ఇవ్వనున్నట్లు చెప్పారు. సముద్రవేట నిషేధకాల భృతిని రూ.20వేలకు పెంపుతో పాటు ఆక్వా, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. వివిధవర్గాల ప్రజలకు సామాజిక పెన్షన్లు, మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీటను తమ ప్రభుత్వం వేస్తున్నదని మంత్రి స్వామి తెలిపారు. జిల్లాలోని అన్ని వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్న మంత్రి స్వామి విస్తృతంగా శిక్షణల ద్వారా ఉపాధి కల్పనా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

త్వరలో వెలిగొండ తొలిదశ

జిల్లాకు మంజూరైన స్కిల్ కాలేజీని ఒంగోలులోని ఐటీఐ కళాశాలలో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు లక్ష్యంగా ఆస్పత్రులలో సౌకర్యాల మెరుగుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, మార్కాపురంలోని రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం పురోగతిలో ఉందన్నారు. హామీ ఇచ్చిన మేరకు మెగా డీఎస్సీలో భాగంగా జిల్లాలో 629 ఉపాధ్యాయ పోస్టులు త్వరలో భర్తీ చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో పౌష్టికాహారంతో కూడిన మంచి మధ్యాహ్న భోజనాన్ని 2.06లక్షల మందికి అందించనున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకాన్ని త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. ఉచిత ఇసుక విధానంతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని కూలీలకు పనుల కల్పనతోపాటు నియోజకవర్గానికి రూ.15 కోట్ల వంతున మౌలిక రంగాల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్న డాక్టర్ స్వామి ఈ ఏడాది ఎనిమిది నెలల కాలానికి రూ.199 కోట్ల కేటాయింపు చేశామని, త్వరలో తొలిదశ పూర్తిచేస్తుందన్నారు. అలాగే గత ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యంతో కొట్టుకుపోయిన గుండ్లకమ్మ గేట్లు, స్పిల్‌వే మరమ్మతుల పనులు, సెప్టెంబరు ఆఖరులోగా పూర్తిచేసి నీరు అందిస్తామని స్పష్టం చేశారు.

నిరుపేదల ఆకలి తీరుస్తాం

అలాగే తాగునీటి విద్యుత్, రోడ్లు, జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వేలైన్ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తుందన్నారు. నిరుపేదల ఆకలిని తీర్చేందుకు గతంలో టీడీపీ ప్రభుత్వం పెట్టిన అన్న క్యాంటిన్‌ల 2019లో వచ్చిన ప్రభుత్వం మూసి వేసిందని తిరిగి వాటిని పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వివిధ పట్టణలలో ఎనిమిది క్యాంటిన్‌ల పునరుద్ధరణకు రూ.54.30 లక్షలతో పనులు చేశారని శుక్రవారం ఒంగోలులో నాలుగు, చీమకుర్తిలో ఒకటి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి స్వామి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకోగా, వివిధ పాఠశాలల చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తితో కూడిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 368 మందికి, అలాగే డీజీపీ పతకాలు పొందిన మరో 31మంది పోలీసులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఎఆర్.దామోదర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రూ.1.54 కోట్ల రుణాలు అందజేసిన మంత్రి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో 1,342 డ్వాక్రా సంఘాలకు రూ.1.13 కోట్లు, స్త్రీనిధి కింద 5,111 మందికి రూ. 41.30 లక్షలను మంత్రి స్వామి అందజేశారు. డీఆర్‌డీఏ, మెప్మా ద్వారా వివిధ పథకాల కింద ఈ రుణాలను అందజేశారు.

స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు సత్కారం

కాగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల వారసులను మంత్రి డాక్టర్ స్వామి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సత్కరించారు. టంగుటూరి ప్రకాశంపంతులు ముని మనవడు సంతోష్‌కుమార్ గంగవరపు సుబ్బారావు, దాసరి నాగసులోచన, కరవది వెంకటేశ్వర్లు కుమార్తె కే.సుబ్బలక్ష్మీలను సత్కరించారు. ఆర్మీలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేసిన వివిధ హోదాల్లో ఉద్యోగులను మంత్రి స్వామి సత్కరించారు.

ఆకలి తీరే ఆనందఘడియలు

నేటి నుంచి తిరిగి తెరుచుకోనున్న 'అన్న క్యాంటీన్'లు

టీడీపీ కూటమి ఆధ్వర్యంలో పునఃప్రారంభం

రూ. 5కే అల్పాహారం, భోజనం

మొదటగా జిల్లాలో ఐదు ప్రాంతాల్లో అమలు

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 15: రాష్ట్రంలో పేదల ఆకలి తీరే మంచి రోజులు మళ్లీ వచ్చేశాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన అన్న క్యాంటిన్లు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కడుపుకొట్టింది. కక్షపూరితంగా మూసివేసింది. కాగా 2024 ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం అన్న క్యాంటిన్‌లకు ప్రాధాన్యత ఇచ్చింది. అందులోభాగంగా తొలిదశలో 100 క్యాంటిన్లు మొదలుపెట్టనుండగా, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుడివాడలో లాంఛనంగా ప్రారంభించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 99 క్యాంటిన్లు మంత్రులు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, శుక్రవారం ప్రారంభించనున్నారు.

ఇప్పటికే జిల్లాలోని కనిగిరిలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి ఆధ్వర్యంలో రెండేళ్ల నుంచి పేదలకు అన్నం పెడుతుండగా, గత రెండు నెలలుగా ఒంగోలులో నాలుగు చోట్ల ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం వడ్డిస్తున్నారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారకంగా 100 క్యాంటిన్లు ప్రారంభిస్తుండగా, మొదటగా జిల్లాలో ఐదు ప్రాంతాల్లో నేటి నుంచి తిరిగి తెరుచుకోనున్నాయి. ఒంగోలు నగరంలో నాలుగు ప్రాం తాల్లో, చీమకుర్తిలో ఒక అన్న క్యాంటిన్‌లో నేటి నుంచి మూడు పూటలా పేదల ఆకలి తీరనుంది. క్యాంటిన్ నిర్వహణ, ఆహారం సరఫరా బాధ్యతను హరే కృష్ణ మూవ్‌మెంట్‌కు ప్రభుత్వం అప్పగించారు.

ఐదేళ్ళ తర్వాత 'అన్న క్యాంటీన్లతో ఆనందం'



చీమకుర్తి పట్టణంలో సిద్ధమైన అన్న క్యాంటీన్

గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం, అదేవిధంగా ఆసుపత్రిలలో రోగుల పర్యవేక్షణ కోసం ఇక్కడే ఉండేవారికి, చాలీచాలని కూలీతో రోజంతా పనిచేసే కార్మికులకు ఈ పథకం వరంగా భావిస్తున్నారు. ప్రస్తుతం నగరంలోని పలు హోటళ్లలో రెండు ఇడ్లీ రూ.20 వరకు ఉండగా దోశ రూ.10 నుంచి 25 వరకు పూరీ, పొంగల్ ఇలా ఏది తినాలన్నా రూ.25కు తక్కువ ధరలో లభించే పరిస్థితి లేదు. ఇకపోతే మధ్యాహ్నం వేళలో భోజనం చేయాలంటే కనీసం రూ.100 నుంచి రూ.120 వరకు చెల్లించాల్సిందే. కాదంటే మినీ మీల్స్‌తో సరిపెట్టుకుందామనుకునే వారు కనీసం రూ.60 చెల్లించకుండా కడుపు నిండే పరిస్థితి లేదు. ఏ రోజుకారోజు కూలీ చేసేవారికి టీ. టిఫిన్, భోజనంతో సాయంత్రం అయ్యేసరికి రూ.200పైనే ఖర్చవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అన్నక్యాంటిన్లు పునరుద్ధరించడంతో పేద, బడుగు వర్గాల వారికి ఆకలి కష్టాలు తీర్చనుందని పలువురు వెల్లడిస్తున్నారు. మొత్తంగా బడుగు, బలహీన వర్గాలకు అన్న క్యాంటిన్లు ఓ వరం కానున్నాయి.

రూ. 5లకే అల్పాహారం, భోజనం

2014 ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పేదల ఆకలి కష్టాలను దగ్గరగా చూశారు. ఆ సమయంలో అధికారంలోకి రాగానే పేదవారికి అతి తక్కువ ధరకే భోజనం పెడతామని హామీలు ఇచ్చారు. అందులోభాగంగానే 2014 సెప్టెంబరులో అన్న క్యాంటిన్లకు శ్రీకారం పలికారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో పేదలు ఆకలితో పస్తులుండే రోజులు పోయాయి. ప్రతి పేదవాడు సంతోషంగా జీవించారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చి వాటిని తొలగించి, భవనాలను సచివాలయాలుగా, ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చేసింది. కాగా 2024లో తిరిగి టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటిన్ల భవనాల్లోనే తిరిగి ప్రారంభించనున్నారు. రూ.5కే 450 గ్రాముల అన్నం, పప్పు/సాంబార్, కూర, అవసరాన్ని బట్టి పెరుగు, ఊరగాయ పచ్చడి ఇవ్వనున్నారు. టిఫిన్‌గా రూ.5కు 3, రూ.5కు ఇడ్లీ/పూరి పెట్టనున్నారు.

జిల్లాలో ఐదు ప్రాంతాల్లో..

టీడీపీ కూటమి ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు ఈ పథకం పునరుద్ధరించనుంది. మొదటగా జిల్లాకేంద్రమైన ఒంగోలులో నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు. పాత రిమ్స్ ఆసుపత్రి ఆవరణ, కర్నూలు రోడ్ పవర్ ఆఫీస్ ముందు, ఊరచెరువులోని దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లో, కొత్తపట్నం బస్టాండ్ వద్ద రైతుబజార్, అన్న క్యాంటిన్లు అందుబాటులోకి వచ్చేశాయి. వీటిని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ టీడీపీ కూటమి శ్రేణులతో కలిసి లాంఛనంగా ప్రారంభించనున్నారు. అదేవిధంగా చీమకుర్తిలో తహసీల్దారు కార్యాలయం వెనుక మరొకటి ఏర్పాటు చేశారు.

శీనారెడ్డి అవినీతి, అక్రమాల నిగ్గుతేల్చాలి

డీసీసీబీ మాజీ చైర్మన్ మోహన్ డిమాండ్

బీజేపీ రాష్ట్ర కార్యాలయ గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు

చర్యలు కోరుతూ కేంద్ర, రాష్ట్ర మంత్రులకు పంపిన పురందేశ్వరి

ఒంగోలు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో డ్వామా పీడీగా కే.శీనారెడ్డి పనిచేసిన కాలంలో ఆ సంస్థలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఈదర మోహన్ ఆరోపించారు కేంద్రం నుంచి వచ్చిన ఉపాధి నిధులను నిబంధనలకు విరుద్ధంగా వ్యయం చేయడం, క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులు, డ్వామా సిబ్బంది పంచుకు తిన్న వారిపై చర్యలు తీసుకోలేదన్నారు. తద్వారా శీనారెడ్డి భారీగా లబ్ధిపొందాడని, ఆయన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో కొత్తగా ప్రారంభించిన రాష్ట్రస్థాయి వినతుల స్వీకరణ కార్యక్రమంలో తొలిగా శీనారెడ్డిపై ఫిర్యాదును ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరికి అందజేశారు. శీనారెడ్డి 2019-24 మధ్య నాలుగున్నరేళ్లు డ్వామా పీడీగా పనిచేయగా ఆ కాలంలో దాదాపు రూ.350 కోట్లకుపైగా ఉపాధి నిధులు స్వాహా జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు సోషల్ ఆడిట్ బృందాలు గుర్తించినా బాధ్యులపై చర్యలు తీసుకోకుండా మండల స్థాయి ప్రజావేదికల్లో అక్రమార్కులకు అనుకూలంగా పీడీ వ్యవహరించారని ఆరోపించారు. అనంతరం వ్యక్తి గత విచారణలోనూ అక్రమార్కులకు అండగా నిలవడం ద్వారా శీనారెడ్డి భారీగా లబ్ధిపొందారన్నారు. జగనన్న కాలనీల్లో రూ.150 కోట్లతో పనులు చేసినట్లు చూపుతుండగా అందులోనూ భారీగా అవినీతి జరిగిందన్నారు. అవినీతిపరులకు శీనారెడ్డి అనుకూలంగా వ్యవహరించి లబ్ధి పొందాడన్నారు ఇక ఉద్యోగులు, సిబ్బంది నియామకాలలో భారీగా వసూళ్లతో పాటు తన వాహనాలకు కూడా నిబంధనలకు విరుద్ధంగా నిధులు డ్రా చేశాడని, శీనారెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ చేయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



పురందేశ్వరికి వినతిప్రత్రం ఇస్తున్న ఈదర మోహన్

ప్రజాప్రతినిధులకు కలెక్టర్ 'ఎట్ హోమ్'

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థాని క కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం కలెక్టర్ అమీమ్ అన్సారియా ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమశాఖ మంత్రి స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, మేయర్ గంగాడ సుజాత, కలెక్టర్ భర్త మార్క్‌ఫెడ్ ఎండీ మునజీర్‌జిలానీ, ఎస్పీ దామోదర్, జేసీ గోపాలకృష్ణ, ఏఎస్పీలు నాగేశ్వరరావు, అశోక్‌బాబు, శ్రీధర్‌బాబు, డీఆర్వో విశ్వేశ్వరరావు, పలుశాఖల అధికారులు విచ్చేశారు. అతిథులును కలెక్టర్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

పోలీసులకు పతకాల ప్రదానం

ఒంగోలు(క్రైం), ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని గురువారం స్థానిక పేరేడ్ మైదానంలో జిల్లాలో పనిచేసిన పోలీసులకు పలు పతకాలను మంత్రి స్వామి అందజేశారు. 2021లో డీజీ కమాండేషన్ డెస్క్‌లో అప్పట్లో డీఎస్పీగా పనిచేసిన బి.మరియదాసు, మరో 23 మంది కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుళ్ళు, ఏఎస్సైలు ఈ పతకాలను అందుకున్నారు. 2024లో పోలీసు ఉత్తమ సేవ పతకానికి ఎంపికైన ఏఎస్సై బి.సత్యశ్రీనివాస్, ఏఆర్ హెడ్ కానిస్టే బుల్ షేక్.మహబుబ్‌జానీ, ఏఎస్సై కె.శ్రీనివాసరావు, ఏఆర్ఎస్సైలు ఎస్.రాఘవరావు, సీహెచ్.నాగేశ్వరరావు, ఏఎస్సై బి.వెంకటేశ్వర్లు మంత్రి చేతులు మీదుగా పురస్కారాలను అందుకున్నారు.అదేవిధంగా ఈ ఏడాది ప్రభుత్వం తరుపున ఇచ్చిన పుర స్కారాలు అందుకున్న 60 మంది పోలీసు అధికా రులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే పొదిలి సీఐ మల్లికార్జున్ ప్రశంసాపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

కురిచేడు, ఆగస్టు 15: కురిచేడులో స్వాతంత్ర్య దినోత్సవం రోజున అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిని ఎస్ఐ శ్రీకాంత్ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 40 క్వార్టర్ బాటిళ్ళు, 51 బీరు బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మువ్వన్నెల రెపరెపలు

- ఉల్లాసంగా..ఉత్సాహంగా స్వాతంత్ర్య వేడుకలు
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమాలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



అద్దంకిలోని కోర్టుభవనాల సముదాయంలో జెండా వందనం చేస్తున్న సీనియర్ సివిల్ న్యాయాధికారి
150 అడుగుల త్రివర్ణపతాకంతో విద్యార్థుల ర్యాలీ

అద్దంకి, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దిన వేడుకలను ఉల్లాసంగా..ఉత్సాహంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మి జెండా వందనం చేశారు. జూనియర్ సివిల్ న్యాయాధికారి సీత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావి హజరత్తయ్య, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీచరణ్, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, కమిషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అవిశన జ్యోతి, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వద్ద ఎస్ఎంసీ చైర్మన్‌లు, ప్రిన్సిపాల్స్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. చైతన్య స్కూల్ విద్యార్థులు 150 అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

చీరాల, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దిన సంబరాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలవద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి, టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు స్వాతంత్ర్య సాధన కోసం అసువులుబాసిన అమరులను కీర్తించారు. వారి స్ఫూర్తితో ఆశయ సాధనకు పాటుపడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కొండయ్య మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వేటపాలెం ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పాఠశాలలు, పంచాయితీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, మిఠాయిలు పంచారు.

చీరాలటౌన్ : చీరాల పట్టణ, గ్రామీణ ప్రాంత కార్యాలయాలలో గురువారం ఘనంగా పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. తహసీల్దార్ గోపీకృష్ణ జెండా ఆవిష్కరించారు.

బల్లికురవ : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ శ్రీలక్ష్మీ, తహసీల్దార్ రవికుమార్, ఎస్ఐ జీవీ చౌదరి, ఎంఈవో రమేష్ వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కాలేజీల్లో జెండావందనం చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

పంగులూరు, : ఎంపీపీ తేళ్ల నాగమ్మ, తహసీల్దార్ నాగరాజారావు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. రామాంజనేయులు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఏఈ రామ్‌కుమార్, ఎంఈవో వీరాంజనేయులు, రమేష్, వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

పర్చూరు, ఆగస్టు 15 : స్వాతంత్ర వేడుకలను పండుగలా నిర్వహించారు. కోర్టు భవనాల సముదాయంలో జూనియర్ సివిల్ న్యాయాధికారి బీ శాంతి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమణి, సీనియర్ న్యాయవాదులు కొల్లా నరేంద్రకుమార్, రావి సత్యన్నారాయణ, సురేంద్రబాబు, సాల్మన్, గోవిందరాజు పాల్గొన్నారు. తహసీల్దార్ పి.బ్రహ్మయ్య ఎంపీడీవో వి.ప్రత్యుమ్నకుమార్, ఎంఈవో వి.వెంకట్రామయ్య, ఎస్ సురేష్‌రెడ్డి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాకు వందనం చేశారు. పలు స్కూళ్లలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు.

మార్టూరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏలూరి క్యాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎంపీపీ భూక్యా శాంతిబాయి, సర్పంచ్ సుమితాబాయి, ఏఎస్ఐ సైదా, తహసీల్దార్ టీ. ప్రశాంతి, ఎంఈవో వస్రాంనాయక్, ఏవో కిరణ్ కుమార్ జెండా వందనం చేశారు. జడ్పీ హైస్కూల్‌లో జెండా ఆవిష్కరణ అనంతరం టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు అందె నాగ భద్రేశ్వరరావు, అమృతవల్లి దంపతులతో పాటు పలువురు దాతలు నగదు బహుమతిని అందజేశారు. ఇసుకదర్శి హైస్కూల్లో విశ్రాంత ఎంఈవో పిచ్చయ్యశర్మను ఘనంగా సత్కరించారు. తండ్రి సూర్యనారాయణ జ్ఞాపకార్థం ప్రతిభగల విద్యార్థులకు రూ.10వేల నగదు బహుమతులను పిచ్చయ్య అందచేశారు.



చీరాలలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ గోపీకృష్ణ



సంతమాగులూరులో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్

యద్దనపూడి మండలంలో స్వాతంత్ర్య వేడుకలను తహసీల్దార్ రవికుమార్, సీహెచ్‌వో ప్రసాద్, ఏపీఎం రమేష్ నిర్వహించారు.

చినగంజాం : పంద్రాగస్టు వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ జి.ప్రభాకరరావు, ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ పి.ప్రకాష్, విద్యుత్ జేఈ భీమానాయక్, పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.విజయ భాస్కరరావు జెండా వందనం చేశారు. అలాగే బీజేపీ నాయకులు రేపాక మంగతయారు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్‌కుమార్, సర్పంచ్‌లు జెండాను ఆవిష్కరించారు. రాజుబంగారుపాలెం జడ్పీ పాఠశాలలో టెన్త్‌లో మంచి మార్కులు సాధించి విద్యార్థులకు హెచ్‌ఎం ఖాలీ షావలి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పి.పద్మనాభం, అంగన్‌వాడీ కార్యకర్త యానాదమ్మ నగదు బహుమతులు అందజేశారు.

ఇంకొల్లు : నివేదిత హైస్కూల్‌లో చీరాల సివిల్ కోర్టు న్యాయాధికారి రెహాన్, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సురేష్, పావులూరు పాఠశాలలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకట్రావు, టీడీపీ కార్యాలయంలో నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



అన్నం వడ్డిస్తున్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు

మహనీయురాలు డొక్కా సీతమ్మ

అన్నదానం ప్రారంభంలో జనసేన పార్టీ నాయకులు

పర్చూరు, ఆగస్టు 15 : నిరుపేదలకు పట్టెడు అన్నంపెట్టి ఆకలి బాధను తీర్చాలన్న సంకల్పంతో నిత్య అన్నదానం చేసిన డొక్కా సీతమ్మ మహోన్నతులు అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ కుమార్ అన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుడు, ప్రవాసాంధ్రుడు మన్నెం శ్రీకాంత్ ఆర్థిక సాయంతో ప్రతి బుధవారం డొక్కా సీతమ్మ పేరుతో అన్నదానం నిర్వహించే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, అధికార ప్రతినిధులు రాయపాటి అరుణ, కన్నా రజని, జిల్లా కార్యదర్శి శంకరశెట్టి చిరంజీవి, జనసేన పార్టీ కార్యకర్తలు సందీప్ తేజ, కఠారి సురేంద్రబాబు, రమేష్, మణి, ఆంజనేయులు, చంటి, బాలు పాల్గొన్నారు. అనంతరం దాత మన్నె శ్రీకాంత్ తండ్రి శివనాగేశ్వరరావును సన్మానించారు.

మంత్రి రవికుమార్‌ను కలిసిన అధికారులు

అద్దంకి, ఆగస్టు15: కొత్త గా బాధ్యతలు తీసుకున్న పలువురు పోలీస్ అధికారులు గురువారం చిలకలూరిపేట లో విద్యుత్ శాఖ మం త్రి గొట్టిపాటి రవికుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతిభ ద్రతల గురించి పోలీస్ అధికారులతో రవికుమార్ చర్చించారు. దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, దర్శి సిఐ రామారావు, మేదరమెట్ల ఎస్సై రఫీ, కొరిశపాడు ఎస్సై సురేష్, బల్లికురవ ఎస్సై జివి చౌదరి, చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బనాయుడు, చిలకలూరిపేట రూరల్ ఎస్సై అనిల్ రవికుమార్‌ను కలిశారు.

విద్యార్థులకు నగదు బహుమతుల అందజేత

అద్దంకిటౌన్, ఆగస్టు 15 : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పదివ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుతులను అందజేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదివ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని మలాది శ్రీనివాసరావు సాయంతో అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎంలు గురవయ్య, గంగాధరరావు, రోటరీ కార్యదర్శి మురళి సుధాకరరావు, శ్రీరామచంద్రమూర్తి, దివాకర్‌దత్తు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంటింటికీ జాతీయ జెండాల పంపిణీ



ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్న బాటిళ్లు

పర్చూరు, ఆగస్టు 15 : హర్ ఘర్ తిరంగాలో భాగంగా బీజేపీ నాయకులు గురువారం ఇంటింటికీ జాతీయ జెండాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు. జాతీయ జండాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి జాతీయభావాన్ని కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మర్రిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కంచిబొట్ల శ్రీనివాస్, కార్యదర్శి తిరుమలశెట్టి శివరామకృష్ణ, ఎస్కే బాషా, గోపీ కృష్ణ, జ్యోతి రవికుమార్, అడపాల కృష్ణ, నరసింహశాస్త్రి పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

అద్దంకి, ఆగస్టు 15 : కారు, బైకు ఎదురెదురు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు తాళ్లూరుకు చెందిన మణికంఠ గురువారం ఉదయం అద్దంకి నుంచి మరో ఇద్దరు స్నేహితులతో కలిసి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద దర్శి వైపు నుచి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మణికంఠ తో పాటు మరో యువకుడుకి గాయాలయ్యాయి.

23 మద్యం బాటిళ్లు స్వాధీనం



ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్న బాటిళ్లు

అద్దంకి, ఆగస్టు 15 : అద్దంకి పట్టణంలో బెల్ట్‌షాపులలో మద్యం అమ్మకాలు చేస్తుండగా ఇద్దరి వద్ద నుండి 23 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్సై సైమన్ తెలిపారు. స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం డ్రై డే అయినప్పటికి బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు చేస్తుండగా సెబ్ అధికారులు డాడులు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఇందిరా నగర్ లో బత్తుల రమేష్‌బాబు వద్ద 15 మద్యం బాటిళ్ళు, నంబూరిపాలెం లో షేక్ అన్వర్‌బాషా వద్ద 8 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని, ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు సెబ్ ఎస్సై సైమన్ తెలిపారు.



పర్చూరు కోర్టు ప్రాంగణంలో జెండా వందనం చేస్తున్న న్యాయాధికారి శాంతి, చీరాల సెయింట్ ఆన్స్‌లో, ఇంకొల్లులో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు, ఏలూరి క్యాంప్ ఆఫీస్‌లో



కాటనకుంటకు చేరిన సాగర్ జలాలు

సాగర్ జలాలతో కళకళ

ఇంకొల్లు, ఆగస్టు 15 : సాగర్ కుడి కాలువకు నీరు విడుదలతో జలాలు ఇంకొల్లుకు చేరాయి. ఆ నీటితో చెరువులు, కుంటలు కళకళ లాడుతున్నాయి. ఇంకొల్లు - పర్చూరు రోడ్డులోని కాటనకుంటకు గురువారం సాగర్ జలాలు చేరాయి. కుంట నీటితో నిండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రేపు కేన్సర్ నిర్ధారణ శిబిరం

ఇంకొల్లు, ఆగస్టు 15 : ఇంకొల్లు రోటరీ భవనంలో కరి వారి వెల్‌ఫేర్ సంఘం ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో కేన్సర్ నిర్ధారణ శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం జరుగుతోందని ఇంకొల్లు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దాతల సహకారాన్ని వినియోగించుకోవాలి



విద్యార్థినులకు నగదును అందజేస్తున్న దాత శంకర్

పర్చూరు, ఆగస్టు 15 : దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణంశెట్టి పార్వతి అన్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు 1986 -87 వైఆర్ హైస్కూల్ పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధి లగడపాటి శంకర్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక నగదు అందజేశారు. ఈసందర్భంగా స్థానిక బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ క్రిష్ణంశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో రొటేరియన్ గడ్డిపాటి శ్రీనివాసరావు, కొల్లా రాజేశ్వరరావు, కాసా అశోక్‌బాబు, తులసి శివనాగేశ్వరరావు, కోటా హరిప్రసాద్, చింతా రఘు, హెచ్‌ఎం అవని, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పర్చూరు మండలం నూతలపాడులోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రజా కూటమి తెలుగుదేశం, జనసేన ఆధ్వర్యంలో ఉచితంగా నోట్‌పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో విన్నకోట సతీష్, విన్నకోట అజేయ్, బాజీమామ, రామ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు అద్దంకిలో అన్న క్యాంటీన్ ప్రారంభం

అద్దంకి, ఆగస్టు 15 : అద్దంకి పట్టణంలోని ఎన్ఎస్‌పీ కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 9 గంటలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభిస్తారని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.

కొండమంజులూరు విద్యార్థులకు బహుమతులు

పంగులూరు, ఆగస్టు 15 : జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన కొండమంజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు సంధారాణి, పవన్ గోపీకృష్ణ, హితేంద్ర మంత్రి గొట్టిపాటి రవి కుమార్, కలెక్టర్ వెంకటరమణ చేతులమీదుగా ప్రోత్రాహక నగదు బహుమతి, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. బాపట్లలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు బహుమతులను అందుకున్నారు. జీవ వైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ, క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో ఈ విద్యార్థులు నిలిచారు. వారిని హెచ్‌ఎం అణిత, ఉపాధ్యాయులు అభినందించారు.



మంత్రి, కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సంధ్యారాణి



ఎడ్ల పందేల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

స్నేహపూర్వక పోటీతత్వం అవసరం

ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం(చీరాల), ఆగస్టు 15 : అన్ని రంగాల్లోనూ స్నేహపూర్వక పోటీతత్వం అసరమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా 216 జాతీయ రహదారి పక్కన రాజీవ్ స్వగృహ సమీపంలో గురువారం నిర్వహించిన పోలురాదా ఎడ్ల జూనియర్ విభాగ పరుగు పందేలను ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల పందేలు గ్రామీణ క్రీడగా అందరికీ సుపరిచితమన్నారు. అలానే పోషకులకు ఆట విడుపుగా, ఉల్లాసంగా కూడా ఉంటుందన్నారు. పోటీలలో పాల్గొన్న ఎడ్లను కొట్టకుండా కేవలం మాలిమితో ముందుకు పరిగెత్తించాలన్నారు. అనంతరం పోటీల నిర్వాహకులు ఎమ్మెల్యే కొండయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు, వివిధ గ్రామాల నుంచి హాజరైన పశుపోషకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బాలికకు గాయాలు



గాయపడిన అలకనంద

అద్దంకి, ఆగస్టు 15 : విద్యుత్ షాక్‌తో బాలకకు గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. ఉలవపాడు మండలం తెట్టుకు చెందిన పేరం అలకనంద కుటుంబం గత ఐదారు సంవత్సరాలుగా కూలి పనులు చేసుకుంటూ అద్దంకి పట్టణంలోని రామ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. గురువారం ఇంట్లో విద్యుత్ వైర్లు తెగి ఉండటాన్ని అలకనంద గమనించకపోవడంతో తీగలు తగిలి గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు అలకనందను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కారు విడిచి పరార్

బల్లికురవ, ఆగస్టు 15 : వారం రోజుల కిందట చీరాలలో విద్యార్థి హత్య కేసులో ఉన్న నిందితుడు అక్కడ నుంచి పోలీసులు వెంట పడడంతో బల్లికురవ మండలం ఉప్పుమాగులూరు వైపు వచ్చి పోలాల్లో కారును వదిలిపెట్టి పరారయ్యాడు. గురువారం ఉదయం ఉప్పుమాగులూరు గ్రామ సమీపంలోని సోమవరప్పాడు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న పోలాల రోడ్డులో గుర్తు తెలియని కారు ఉందని గొర్రెల కాపరులు చెప్పడంతో గ్రామస్థులు పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు. రెండు రోజుల కిందట చీరాలలో హత్య కేసులో ఉన్న నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో బల్లికురవ మండలంలోకి రావడంతో ఎస్ఐ జీవీ చౌదరి సిబ్బందితో కాపు కాసి వెంట పడడంతో ఉప్పుమాగులూరు వైపుకు వెళ్లి పోలాల రోడ్డులో పోలీసులకు కనిపంచకుండా కారును అక్కడ వదిలి వేసి పరారయ్యాడు. పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.



మంత్రి రవికుమార్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న అద్దంకి ఆర్ఐ రామారావు, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, చీరాల డ్రైనేజీ డీఈ సుబ్బారావు, ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రెడ్డి, బల్లికురవ కానిస్టేబుల్ ఉదయ్‌కిరణ్, జిల్లా అధికారి భీమయ్య చేతులమీదగా అవార్డును అందుకుంటున్న మార్టూరు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

ఉద్యోగులకు అందజేసిన మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ వెంకటమురళి

అద్దంకి, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా అద్దంకికి చెందిన పలువురు అధికారులు ఉత్తమ అధికారులుగా బాపట్లలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అద్దంకి టౌన్ సీఐ కృష్ణయ్య, తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐ జేబీఎస్ రామారావు(శంకర్), మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

చీరాల : విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన పలువురికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పలు శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవా పత్రాలను అందజేశారు. బాపట్లలో జరిగిన వేడుకల్లో చీరాల వన్‌టౌన్ ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, డ్రైనేజీ శాఖలో పనిచేస్తున్న డీఈఈ సుబ్బారావులకు ప్రశంసాపత్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళి అందజేశారు.

బల్లికురవ : బల్లికురవ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉదయ్ కిరణ్‌ను ఉత్తమ కానిస్టేబుల్‌గా అధికారులు గుర్తించారు. గురువారం బాపట్ల జిల్లా కేంద్రంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా ఉదయ్ కిరణ్‌కు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడీ, ఎంపీ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఉదయ్‌కిరణ్‌ను పలువురు అభినందించారు.

పంగులూరు : పంగులూరు మండలం ముప్పవరం క్లస్టర్ వెలుగు సీసీగా పనిచేస్తున్న తుళ్లూరి శ్రీనివాసరావుకు ఉత్తమ సీసీ అవార్డ్ లభించింది. డీఆర్‌డీ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో శ్రీనివాసరావు ఎంతగానో కృషి చేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ పిచ్చిరెడ్డి అవార్డును అందజేశారు. శ్రీనివాసరావును సహచర ఉద్యోగులు అభినందించారు.

మేదరమెట్ల విద్యుత్ ఏఈ షైలా శ్రీనివాసరావు సేవా ప్రశంసాపత్రాన్ని సీఎండీ రవిశుభాష్ ద్వారా అందుకున్నారు.

చినగంజాం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఎన్‌వోగా పనిచేస్తున్న పమిడాల సుబ్బారావు ఉత్తమ అవార్డు అందుకున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళి సుబ్బారావుకు ఉత్తమ అవార్డును అందజేశారు. సుబ్బారావు పీహెచ్‌సీలో రోగులకు అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డు అందజేసినట్లు వైద్యాధికారి ఎస్.విజయభాస్కరావు తెలిపారు. ఉత్తమ అవార్డు అందుకున్న సుబ్బారావుకి వైద్యాధికారులు విజయభాస్కరరావు, పీ.సాయిశ్రీచరణ్ సిబ్బంది అభినందలు తెలిపారు.

చీరాల రేంజి బాపట్ల డివిజన్ కూకట్లపల్లి బీట్ ఆఫీసర్ కె.రమేష్ జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్.భీమయ్య చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ వైద్యాధికారిగా యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు శ్రీ హర్ష గురువారం బాపట్లలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ చేతులమీదగా అవార్డును అందుకున్నారు.